# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | శనివారం 11-6-2022 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 250 | పేజీలు:6 | వెల: రూ.1/-


## తెలంగాణకు కొత్తగా ఐదుగురు ఐపీఎస్‌లు..

హైదరాబాద్, జూన్ 10:తెలంగాణ రాష్ట్రానికి మరో ఐదుగురు కొత్త ఐపీఎస్ అధికారులను కేంద్రం కేటాయించింది. 2020 సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఐపీఎస్‌కు ఎంపికైన మొత్తం 200 మందిలో తెలంగాణకు ఐదుగురు, ఆంధ్రప్రదేశ్‌కు నలుగురు చొప్పున కేడర్ అలాట్‌మెంట్ ఇస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2021 నవంబర్ నాటికి ఉన్న ఖాళీల ఆధారంగా ఈ మేరకు కేటాయింపులు చేసింది. తెలంగాణ రాష్ట్రానికి కేటాయించబడిన ఐదుగురు ఐపీఎస్ అధికారుల్లో బీహార్‌కు చెందిన అవినాశ్‌కుమార్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన కాజల్, తెలంగాణకు చెందిన కంకణాల రాహూల్‌రెడ్డి, అస్సోంకు చెందిన శివం ఉపాధ్యాయ, తెలంగాణకు చెందిన సరుకొంటి శేషాద్రిణిరెడ్డిలను కేటాయించారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు ఒడిశాకు చెందిన వర్షిత ఆడెపు, రాజస్థాన్‌కు చెందిన బి ఆదిత్య, అభిషేక్ అందాసు, బీహార్‌కు చెందిన కోటా కిరణ్‌కుమార్, మహారాష్ట్రకు చెందిన చిలుముల రజనీకాంత్‌లను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## లండన్‌లో మంత్రి తలసానికి ఘన స్వాగతం




హైదరాబాద్, జూన్ 10:కుటుంబ సభ్యులతో కలిసి లండన్ పర్యటనకు వెళ్ళిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కు లండన్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. తెలుగు అసోసియేషన్ ప్రతినిధులను కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని మంత్రి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## 13 నుంచే బడుల రీఓపెన్.. జూలై 1 నుంచి రెగ్యులర్ పాఠాలు

హైదరాబాద్, జూన్ 10: కొత్త విద్యాసంవత్సరాన్ని ప్రారంభించడంపై కసరత్తు పూర్తిచేసిన పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకున్నది. జూలై 1 నుంచి విద్యార్థులకు రెగ్యులర్ పాఠాలను బోధించాలని నిర్ణయించింది. ఇక ఈ నెల 13వ తేదీ నుంచి 30 వరకు బ్రిడ్జికోర్సును నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నది. బ్రిడ్జికోర్సులో భాగంగా పై తరగతులకు ప్రమోట్ అయిన విద్యార్థి, కింది తరగతుల్లో చదివిన ముఖ్యమైన పాఠ్యాంశాలను ఈ రోజుల్లో చదవాల్సి ఉంటుంది.

బ్రిడ్జి కోర్సులో భాగంగా డిజిటల్ పాఠ్యాంశాలతో పాటు, ముఖాముఖి తరగతులు రెండింటిని నిర్వహిస్తారు. ఈ కోర్సు కోసం ఒకటి, రెండు తరగతులను మినహాయించి, 3 నుంచి 10వ తరగతి వరకు నాలుగుస్థాయిలుగా విభజించారు. నాలుగు లెవల్స్‌గా విభజించి, రోజుకు ఆరు పీరియడ్స్ చొప్పున విద్యార్థులు గతంలో చదివిన పాఠ్యాంశాల్లోని ముఖ్యమైన పాఠ్యాంశాలు బోధిస్తారు.

తరగతుల వారిగా బోధించాల్సిన పాఠ్యాంశాల షెడ్యూల్‌ను విద్యాశాఖ అధికారులు శుక్రవారం విడుదల చేశారు. టీశాట్ విద్యచానల్ ద్వారా డిజిటల్ పాఠ్యాంశాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. జులై 1 నుంచి టీచర్లు ఆయా పాఠ్యాంశాలను తరగతి గదిలోనే బోధిస్తారని అధికారులు వెల్లడించారు.


ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఆధ్వర్యంలో

40వ కార్యక్రమం




ఆర్.సి.కృష్ణస్వామిరాజు

కిష్టడి కతలు

గ్రంథావిష్కరణ సభ

సభాధ్యక్షులు: శ్రీ సోమేపల్లి వెంకట సుబ్బయ్య, అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం

పుస్తక ఆవిష్కర్త: శ్రీ కాటూరు రవీంద్ర త్రివిక్రమ్ గారు, ప్రముఖ రచయిత

గౌరవ అతిథి: శ్రీ శ్రీకంఠస్ఫూర్తి గారు, ప్రముఖ కథారచయిత

గ్రంథ సమీక్షకులు: శ్రీమతి వైష్ణవిశ్రీ గారు, ప్రముఖ రచయిత్రి

రచయిత స్పందన: శ్రీ ఆర్.సి. కృష్ణస్వామిరాజు గారు

తేది: 19 జూన్ 2022 ఆదివారం ఉదయం 10.30 గంటలకు

వేదిక: ప్రెస్‌క్లబ్ (పైన), గాంధీనగర్, దుర్గాకళామందిరం ఎదురు, విజయవాడ

అందరికీ ఇదే మా ఆహ్వానం

కోపూరి పుష్పాదేవి, కార్యవర్గసభ్యులు | బొమ్ము ఉమామహేశ్వరరెడ్డి, కోశాధికారి | చలపాక ప్రకాష్, ప్రధాన కార్యదర్శి


### చరిత్రలో నేటినిజం



కం॥ గాసిని తొలగించునటుల
మోసిన మనములను కూడ మైమరపింపన్
ఏ.సీ. త్రిలోకచందరు
భాసించెను తెలుగుల నాటు ప్రజల మనములన్ !!

(జూన్ 11 ఏసీ త్రిలోకచందర్ జయంతి...)

–రాధశ్రీ

సెల్: 9494481210



## ఉద్యమ నినాదానికి అనుగుణంగా పనిచేస్తున్నాం: మంత్రి కేటీఆర్




జగిత్యాల, జూన్ 10: అన్ని రాష్ట్రాల వారికి పనికల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి కేటీఆర్ అన్నారు. చదువు ఎప్పుడూ వృథా కాదని, కష్టపడి చదివితే ఉద్యోగం సాధించడం సులువేనని చెప్పారు. భారతదేశం అతిపెద్ద శక్తి యువతరం అని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలోని కోరుట్లలో నిరుద్యోగ యువతకోసం ఏర్పాటు చేసిన ఉచిత కోచింగ్ సెంటర్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటు జరిగిందే నీళ్లు, నిధులు, నియామకాల కోసమన్నారు. ఉద్యమ నినాదానికి అనుగుణంగా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు.

తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే 1.32 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసిందన్నారు. మళ్లీ 90 వేల ఉద్యోగాల నియామక ప్రక్రియను చేపట్టామని తెలిపారు. 95 శాతం స్థానిక అభ్యర్థులకే ఉద్యోగాలు వచ్చేలా సీఎం కేసీఆర్ కృషి చేశారని వెల్లడించారు. ప్రైవేటు రంగంలో తెలంగాణలో 19 వేల పరిశ్రమలు పెట్టుబడులు పెడుతున్నాయి.

### దేశాన్ని నడుపుతున్న నాలుగో రాష్ట్రం

రాష్ట్రం సమ్మిళిత అభివృద్ధి సాధిస్తున్నదని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల మాదిరిగా దూసుకెళ్తున్నాయన్నారు. ఓ వైపు పర్యావరణం, మరో వైపు పరిశ్రమలు పెరుగుతున్నాయని వెల్లడించారు. తెలంగాణలో వచ్చిన నిధులను రాష్ట్రంలోనే ఖర్చు పెడుతున్నామని తెలిపారు. ఆర్బీఐ లెక్కల ప్రకారం దేశాన్ని నడుపుతున్న నాలుగో రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు.

### ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల..

నీళ్ల విషయంలో దేశంలో 75 ఏండ్లలో జరగని పురోగతిని రాష్ట్రంలో సాధించామన్నారు. రూ.45 వేల కోట్లు ఖర్చుచేసి ఇంటింటికి మంచినీరు అందిస్తున్నామని చెప్పారు. మండు వేసవిలో కూడా కాలువల్లో నీరు ప్రవహిస్తున్నదని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం తెలంగాణలో ఉందన్నారు. లార్జెస్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అని గూగుల్ కొడితే కాళేశ్వరం అని వస్తుందని చెప్పారు. నాలుగేండ్లలోనే కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిచేశామని వెల్లడించారు. 1964లో ఎస్ఆర్ఎస్పీకి అప్పటి ప్రధాని నెహ్రూ కొబ్బరికాయ కొడితే మొన్నటిదాకా కాల్వలు తవ్వారని విమర్శించారు.

కాళేశ్వర ప్రాజెక్టు ద్వారా 82 మీటర్ల నుంచి 600 మీటర్ల ఎత్తులో ఉన్న కొండ పోచమ్మ సాగర్‌లో నీళ్లు ఎత్తిపోస్తున్నామని మంత్రి అన్నారు. 90 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే అద్భుతమైన ప్రాజెక్టు కాళేశ్వరమని ప్రకటించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇంటింటికి మంచి నీరు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు.

జగిత్యాల జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇందులో భాగంగా ధాత్రి, భువి కంపెనీలు ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసున్నాయని చెప్పారు. పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించి ఆహ్వానిస్తున్నామన్నారు.

## పిల్లలకు ఇంగ్లీష్ మీడియంపై అవగాహన కల్పించాలి : మంత్రి సత్యవతి

హైదరాబాద్, జూన్ 10: ఈ నెల 13 నుంచి విద్యా సంస్థలు రీఓపెన్ కానున్న నేపథ్యంలో.. గిరిజన ఆవాసాల్లో బడికి వెళ్లే వయసున్న పిల్లలను గుర్తించి, పాఠశాలల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ అధికారులను ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిందున, ఆ మాధ్యమంపై పిల్లలకు అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. విద్యాసంస్థల ప్రారంభానికి ముందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న అంశంపై రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్.. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, సహాయ ప్రాజెక్టు అధికారులు, డీడీ(టీడబ్ల్యూ), డీటీడీవోలతో హైదరాబాద్‌లోని ఎంసీహెచ్ఆర్డీలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. ఆదివాసీ ఏరియాల్లో విద్యాసంస్థల ప్రారంభానికి పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బడి బాట పేరుతో ర్యాలీలు నిర్వహించి తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధుల ను, పాఠశాల విద్యా కమిటీలను ఇందులో భాగస్వాములను చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు దీటూగా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేస్తుందన్నారు. రాష్ట్రంలో అన్ని సంక్షేమ విద్యాసంస్థల్లో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కొవిడ్ నిబంధనలకు అనుగుణంగా తరగతి గదులను సిద్ధం చేయాలన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, యూనిఫామ్స్‌ను సమకూర్చాలని చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకూడదని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, ఏఎన్ఎంల ద్వారా ఆరోగ్య పరిరక్షణ చేపట్టాలన్నారు.

ఈ సమీక్ష సమావేశానికి గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, స్పెషల్ సెక్రెటరి శ్రీధర్, గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు సర్వేశ్వర్ రెడ్డి, జాయింట్ డైరెక్టర్ కళ్యాణ్‌తో పాటు ఐటీడీఏ అధికారులు హాజరయ్యారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ

తిరుమల, జూన్ 10: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి వారిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం కుటుంబసమేతంగా తిరుమల చేరుకున్న సీజేఐ శ్రీవారి అభిషేక సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం ఆలయ పండితులు జస్టిస్ ఎన్వీ రమణ దంపతులకు వేదాశీర్వాదం అందించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంతకుముందు తిరుమల ఆలయానికి చేరుకున్న సీజేఐకు టీటీడీ ఈవో ధర్మారెడ్డి స్వాగతం పలికారు.

కాగా, తిరుమలలో భక్తుల రద్దీ అధికమయింది. స్వామివారి సర్వదర్శనానికి 24 గంటల సమయం పడుతున్నది. గురువారం శ్రీవారిని 70,019 మంది భక్తులు దర్శించుకున్నారు. హుండీ ద్వారా రూ. 3.52 కోట్ల ఆదాయం సమకూరింది.

## మహిళా సాధికారతపై బీజేపీ ప్రచారంపై ఎమ్మెల్సీ కవిత కౌంటర్

హైదరాబాద్, జూన్ 10:: మహిళా సాధికారతపై బీజేపీ నాయకులు చేస్తున్న ప్రచారంపై టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కౌంటర్ ఇచ్చారు. మహిళలపై ఏ మాత్రం గౌరవం ఉన్నా.. మహిళా సాధికారతపై నిజాలను దాచి చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఆపాలని ప్రధాని నరేంద్ర మోదీ సహా బీజేపీ నేతలకు సూచించారు. దిగువ మధ్యతరగతి మహిళలను నేరుగా ప్రభావితం చేస్తున్న ధరల పెరుగుదలను నియంత్రించడంలో బీజేపీ ప్రభుత్వం తీవ్ర వైఫల్యం చెందిందని ధ్వజమెత్తారు.

కరోనా నుంచి గ్రామాలను రక్షించడంలో అంగన్‌వాడీ సోదరీమణులు కీలకపాత్ర పోషించారని తెలిపారు. తల్లీబిడ్డల పోషకాహార స్థాయిని పెంచడంలో తీవ్రంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి అంగన్‌వాడీలకు 50 శాతం బడ్జెట్‌ను తగ్గించిన బీజేపీ ప్రభుత్వం.. తక్షణమే ఆ సోదరీమణులకు క్షమాపణలు చెప్పాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

## కోరుట్లలో డబుల్ బెడ్‌రూం ఇండ్లను ప్రారంభించిన మంత్రి కేటీఆర్



జగిత్యాల, జూన్ 10: మంత్రి కేటీఆర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటిస్తున్నారు. జగిత్యాల జిల్లాలోని కోరుట్ల నియోజకవర్గం మెట్‌పల్లిలో నిర్మించిన 110 డబుల్ బెడ్‌రూం ఇండ్లను ప్రారంభించారు. లబ్ధిదారులతో గృహ ప్రవేశం చేయించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొప్పుల ఈశ్వర్, వేముల ప్రశాంత్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్, ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు పాల్గొన్నారు. అనంతరం మెట్‌పల్లిలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించనున్నారు. అనంతరం మంత్రి కేటీఆర్ రాజన్న సిరిసిల్లకు చేరుకుంటారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు.

## గవర్నర్ తమిళ్‌సైది పొలిటికల్ దర్బార్ : ఎమ్మెల్యే కేపీ వివేకానంద

హైదరాబాద్, జూన్ 10:గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ నిర్వహించేది ప్రజాదర్బార్ కాదని, అది పొలిటికల్ దర్బార్ అని ఎమ్మెల్యే కేపీ వివేకానంద విమర్శించారు. గవర్నర్ ప్రజా దర్బార్‌కు తాము జవాబుదారీ కాదని, ప్రజలకే తాము జవాబుదారులమని ఆయన స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి విశేష ప్రజాదరణ ఉందని, దీన్ని విపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని చెప్పారు. అసెంబ్లీ ప్రాంగణంలో శుక్రవారం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో కేపీ వివేకానంద మాట్లాడారు.

ప్రతీ సోమవారం రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ (గ్రీవెన్స్‌సెల్) నిర్వహిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా కేపీ వివేకానంద గుర్తుచేశారు. రాజ్యాంగ వ్యవస్థలపై సీఎం కేసీఆర్‌కు అపారమైన గౌరవం ఉందని తెలిపారు. ఎవరికైనా వారు అనుసరించే వైఖరిని బట్టి గౌరవాలు దక్కుతాయని చెప్పారు. గవర్నర్ల వ్యవస్థను అడ్డుపెట్టుకొని బీజేపీ రాజకీయాలు చేస్తున్నదని ధ్వజమెత్తారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఉన్న గవర్నర్లతో ప్రజాదర్బార్లు నిర్వహిస్తారా?.. ఒకవేళ ఆయా రాష్ట్రాల్లో గవర్నర్లు ప్రజాదర్బార్ నిర్వహిస్తే ఆ రాష్ట్ర ప్రభుత్వాలకు మంచిదా? అని కేపీ వివేకానంద ప్రశ్నించారు. ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అప్పటి గవర్నర్ కమల బేనివాల్ ప్రజాదర్బార్ నిర్వహిస్తే ఏంజరిగిందో గుర్తులేదా? అని ప్రశ్నించారు. రాజకీయాల నుంచి వచ్చిన వాళ్లను గవర్నర్లుగా నియమిస్తే ప్రజాదర్బార్లు పెడతారని, రాజకీయేతర రంగాల వారిని గవర్నర్లుగా నియమించాలని, కమల బేనివాల్‌ను తొలగించాలని అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు నరేంద్ర మోదీ లేఖ రాసిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద గుర్తుచేశారు. 2014లో ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఆ రాష్ట్ర గవర్నర్ అజీజ్ ఖురేషి రాజకీయ కార్యకలాపాలు చేస్తున్నారనే ఆరోపణలతో పదవి నుంచి తొలగించారని కేపీ వివేకానంద గుర్తుచేశారు. తమకు అనుకూలమైతే ఒకలా ?లేదంటే మరోలా బీజేపీ ద్వంద్వ వైఖరులు అనుసరిస్తుందని మండిపడ్డారు. ఈ ద్వంద్వ వైఖరికి ఆద్యుడు..బాధ్యుడు మోదీ అని పేర్కొన్నారు. బీజేపీ నేతలు పట్టుబట్టినట్టుగా తామేమీ గవర్నర్‌ను తొలగించాలని డిమాండ్ చేయడం లేదని, అదే సమయంలో లక్ష్మణరేఖ దాటకూడదని మాత్రం సూచిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ఆదరణతో 2018లో 88 ఎమ్మెల్యేలు గెలిచిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఎవరు ఎలాంటి కుట్రలు చేసినా సీఎం కేసీఆర్ ప్రజాదరణను చెదరగొట్టలేవని స్పష్టంచేశారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక అన్ని పార్టీలు ఒక్కటై ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు. పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సెక్షన్ 8ను మళ్లీ తెరపైకి తెస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెక్షన్ 8ను ఏ పరిస్థితుల్లో అమలు చేస్తారో కూడా తెలియని అజ్ఞాని రేవంత్ అని కేపీ వివేకానంద విమర్శించారు.

## సర్దార్ సర్వాయి పాపన్న జయంతి జాతీయ వారోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ



హైదరాబాద్, జూన్ 10 ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హైదరాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 372వ జయంతి జాతీయ వారోత్సవాల (ఆగస్టు 8, ఉదయం 11 గంటలకు రవీంద్రభారతిలో జరగనున్న కార్యక్రమం) బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సామాజిక ఉద్యమకారుడు సర్వాయి పాపన్న జయంత్యోత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు.

ఆ మహనీయుడి చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో జై గౌడ్ ఉద్యమం జాతీయ కమిటీ అధ్యక్షుడు డా. వట్టికూటి రామారావు గౌడ్, చిట్టిబొమ్మ కిషోర్ గౌడ్, ఏపీ అధ్యక్షుడు, శేషగాని నరేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


ఆహ్వానం

కిన్నెర ఆర్ట్ థియేటర్స్

శ్రీ త్యాగరాయగానసభ- ద్వానా సాహితీ కుటీరం





సాహిత్య సవ్యసాచి, విమర్శనకళాప్రవీణ

డా॥ ద్వానా శాస్త్రి 75వ జయంతి సందర్భంగా

ప్రముఖ రచయిత్రి

డా॥ సి. భవానీదేవి గారికి

ద్వాదశి లక్ష్మి ప్రసన్న స్మారక పురస్కారం

నేటి నిజం సంపాదకులు

శ్రీ బైస దేవదాసు గారికి

ద్వానా శాస్త్రి స్మారక పురస్కారం బహూకరణ





బుధవారం 15, జూన్ 2022 సా॥ 6 గంటలకు

కళా సుబ్బారావు కళావేదిక, శ్రీ త్యాగరాయగానసభ,

చిక్కడపల్లి, హైదరాబాద్

ముఖ్యఅతిథి :

డా॥ కె.వి. రమణ, ఐఏఎస్ (రి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు

సభాధ్యక్షులు :

డా॥ వోలేటి పార్వతీశం

ప్రముఖ సాహితీ వేత్త

విశిష్ట అతిథి :

శ్రీ కళా జనార్దనమూర్తి

అధ్యక్షులు, శ్రీ త్యాగరాయగానసభ

ఆత్మీయ అతిథి :

శ్రీ ద్వాదశి శశికాంత్ (ద్వానా శాస్త్రి కుమారుడు)

డా॥ ఆర్. ప్రభాకరరావు, I.P.S. (Retd.), అధ్యక్షులు, కిన్నెర | మద్దాళి రఘురామ్, కార్యదర్శి, కిన్నెర | కళాశారద, కార్యదర్శి, శ్రీ త్యాగరాయగానసభ

# కోవిడ్ కోరలకు అత్యధికంగా బలైంది భారతీయులేనా..?

(ప్రపంచ ఆరోగ్య సంస్థ విడుదల చేసిన తాజా నివేదిక ఆధారంగా)

01 జనవరి 2020 నుంచి 31 డిసెంబర్ 2021 మధ్య కాలంలో ప్రపంచవ్యాప్తంగా 52 కోట్ల ప్రజలు కరోనా బారిన పడ్డారని, వీరిలో 1.49 కోట్ల అదనపు మరణాలు (కరోనాకు ముందు నమోదైన మరణాల రేటుతో పోల్చితే) నమోదు అయ్యాయని తాజాగా విడుదలైన ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) తాజా నివేదిక వెల్లడించింది. ఆగ్నేయ ఆసియా, యూరోప్, యూయస్ దేశాల్లో అత్యధికంగా అదనపు మరణాలు 84 శాతం, వీటిలో కేవలం ఇండియా, రష్యా, ఇండోనేషియా, యూయస్, బ్రెజిల్ లాంటి 10 దేశాల్లోనే 68 శాతం ఎక్కువ మరణాలు జరిగాయని తెలుస్తున్నది. మొత్తం 14.9 మిలియన్ల అదనపు కోవిడ్ మరణాల్లో 81 శాతం మధ్య ఆదాయ దేశాల్లో నమోదు అయ్యాయని తెలుస్తున్నది.

ఇండియాలో అదనపు మరణాల రేటు:

భారత్‌లో తొలి అల (మార్చి 2020 తరువాత) తాకిడికి రోజుకు 90,000 కేసులు బయట పడ్డాయని స్పష్టం అవుతున్నది. భారతదేశంలోని 12 రాష్ట్రాల వివరాల విశ్లేషణలో 2020, 2021 సంవత్సరాల్లో అత్యధికంగా 41 లక్షల అదనపు మరణాలు జరిగాయని 'ది లాన్సెట్' అధ్యయనం కూడా వెల్లడించగా, డబ్ల్యూహెచ్ఓ ప్రకారం 47 లక్షల కరోనా మరణాలు నమోదైనాయని తెలుస్తున్నది. ప్రథమ అలలో భారతంలో అదనపు మరణాల రేటు వెయ్యికి 0.5గా (2019లో మరణాల రేటు 6.0 ఉండగా 2020లో 6.5 నమోదైంది) అంచనా వేయబడింది. ఢిల్లీలో అత్యధికంగా అదనపు మరణాల రేటు 3.8, తమిళనాడులో 2.9, ఆంధ్రలో 2.3, కర్నాటకలో 2.1, గుజరాత్‌లో 2.0గా అంచనా వేయబడింది. అత్యల్ప మరణాలలో తెలంగాణలో -0.05, యూపీలో 0.05 మరణాల రేటు తగ్గడం, ఉత్తరాఖండ్‌లో 0.02 రేటు నమోదు కావడం జరిగింది.

2019 మరణాలతో పోల్చితే 2020లో 7 లక్షల అదనపు మరణాలు నమోదు అయ్యాయని, తమిళనాడులో 2.2 లక్షలు, బీహార్‌లో 1.5 లక్షలు, మహారాష్ట్ర 1.4 లక్షలు, కర్నాటకలో 1.4 లక్షలు, గుజరాత్‌లో 1.3 లక్షలు, ఆంధ్రలో 1.2 లక్షల అదనపు మరణాలు నమోదైనాయని వివరించబడింది. భారత గణాంకాల ప్రకారం 2020లో 1.5 లక్షల అదనపు మరణాలు (డబ్ల్యూహెచ్ఓ అంచనాల కన్న 4.7 రేట్లు తక్కువగా) మాత్రమే జరిగాయని వెల్లడించింది. కరోనా అలల కాలంలో అదనపు మరణాలకు కారణాలుగా కరోనాతో పాటు టిబి, కాన్సర్, హృద్రోగాలు, మధుమేహం లాంటి ఇతర అనారోగ్యాలకు సరైన వైద్యం లభించని కారణంగా సంభవించాయని విశ్లేషించాలి. వీటితో పాటు ఉద్యోగ ఉపాధుల కోతలు, పేదరికం పెరగడం, కరువుకాటకాలు, ఆకలి భూతం లాంటి కారణాలు కూడా అదనపు మరణాలకు ఆజ్యం పోశాయని తెలుస్తున్నది.

భారత ప్రభుత్వ ఖండన:

ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక వాస్తవానికి దూరంగా ఉందని, తమ వద్ద శాస్త్రీయ అధ్యయన వివరాలు ఉన్నాయని ఖండించింది. భారత అధ్యయన వివరాలు ప్రకారం తక్కువ అదనపు మరణాలు మాత్రమే నమోదు అయ్యాయని, డబ్ల్యూహెచ్ఓ విశ్లేషణలు అశాస్త్రీయంగా, అసంబద్ధంగా, అతిగా అంచనా వేయబడ్డాయని తెలిపింది. 2019 వివరాలతో పోల్చితే 2020లో అధిక మరణాలు నమోదైన మాట వాస్తవమని, ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యయనం సరియైనది కాదని భారత్ నిరసన తెలుపుతూ ఇటీవల జెనీవాలో జరిగిన 75వ ప్రపంచ ఆరోగ్య సదస్సులో ఖండన విడుదల చేసింది.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

## పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి లో ప్రజలు భాగస్వాములు కావాలి ..!

### -అదనపు కలెక్టర్ రాజర్షి షా .




సంగారెడ్డి,జూన్ 10 (నేటి నిజం ప్రతినిధి) గురువారం అదనపు కలెక్టర్ రాజర్షి షా 5వ విడత పల్లె ప్రగతి మరియు 4వ విడత పట్టణ ప్రగతి లో భాగంగా నారాయణ ఖేడ్ డివిజన్ లో పర్యటించారు. మనూర్ మండలం లోని కమలాపూర్ గ్రామ పంచాయతీ లో నర్సరీ, వైకుంటాధమం, డంప్ యార్డు లను పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ బాగుందని కితాబునిచ్చారు.

అవెన్యూ ప్లాంటేషన్కు అనుకూలంగా వున్న రోడ్ల పై హరిత హారంలో ప్లాంటేషన్ చేయాలని ఆదేశించారు. క్రీడా ప్రాంగణం కోసం స్థలం గుర్తించాలని సర్పంచ్ ను కోరారు.

అనంతరం నాగల్గిద్ద మండలం గూడుర్ గ్రామ పంచాయతీ నర్సరీ పరిశీలించారు. నర్సరీ లో మొక్కల పెరుగుదల తక్కువగా వున్నదని కన్వర్షన్ ప్లాంట్ లు సమకూర్చుకోవాలని తెలిపారు.

నాగల్గిద్ద నుండి గుడూర్ రోడ్డు పై అవెన్యూ ప్లాంటేషన్ చేయుటకు అనుకూలంగా వున్నందున వచ్చే హరిత హారం సీజన్ లో అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని సర్పంచ్, సెక్రెటరీకి ఆదేశించారు.

గ్రామ పంచాయతీ లో వున్న పల్లె ప్రకృతి వనం, వైకుంటదామం , డంప్ యార్డ్ ను పరిశీలించగా డంప్ యార్డ్ ను సరిగ్గా ఉపయోగించడం లేదని రోజు వారి తడి పొడి చెత్త తప్పకుండా సేకరించి ఎరువును తయారు చేయాలని ఆదేశించారు.

క్రీడా ప్రాంగణం కోసం స్థలమును పరి శీలించారు. స్థలం చదును చేసి క్రీడా ప్రాంగణం ను తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

నారాయణఖేడ్ మునిసిపాలిటీ లో వున్న నర్సరీ, క్రీడా ప్రాంగణం, మహా ప్రస్థానం, పట్టణ ప్రకృతి వనం ను సందర్శించారు. హోమ్ స్టేడ్ ప్లాంట్స్ మంచిగా వున్నాయని వాటిని మంచి వర్షాలు కురిసిన వెంటనే సరఫరా చేయాలని ఆదేశించారు.మహా ప్రస్థానం ప్రదేశం లో కొంత స్థలంలో యాదాద్రి పార్క్ మాదిరి తయారు చేయాలని ఆదేశించారు.

నారాయణఖేడ్ మండలం లింగాపూర్ గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో చేపట్టిన ప్రాథమిక పాఠ శాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. పనులను మూడు రోజుల్లో పూర్తి చేయాలని పాఠశాల కమిటీ చైర్మన్, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్, డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ లకు ఆదేశించారు.

నారాయణఖేడ్ మండల పరిషత్ కార్యాలయం లో రుద్రార్ గ్రామ పంచాయతీ లో నీ దళిత బందు లబ్దిదారుల కు రెండో యూనిట్ పై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీనివాస రావు, ఏపీ డి రాంబాబు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్‌లో మట్టి గణనాథుడు

హైదరాబాద్, జూన్ 10:ఈసారి ఖైరతాబాద్ మహాగణపతి మట్టి ప్రతిమగా రూపుదిద్దుకోనున్నది. 1954లో ప్రారంభమైన బడా గణేశ్ ప్రస్థానం 68 సంవత్సరాలుగా నిరాటకంగా కొనసాగుతున్నది. ఇప్పటి వరకు పీవోపీ ద్వారా వైవిధ్యభరితమైన రూపాల్లో గణపతిని ప్రతిష్ఠించారు. ఖైరతాబాద్ గణేశుడి చరిత్రలోనే మొదటిసారిగా మట్టితో విగ్రహాన్ని తయారు చేస్తున్నారు. ప్రత్యేకమైన పద్ధతులతో రూపొందిస్తే విగ్రహం పింగాణీలా మారుతుందని శిల్పి రాజేంద్రన్ వెల్లడించారు. ఈ ఏడాది 50 అడుగుల ఎత్తైన ఖైరతాబాద్ గణేశుడి తయారీకి మార్కెట్‌లో దొరికే బాంబే మట్టిని వినియోగిస్తున్నారు. ఐరన్ రాడ్స్, స్టీల్‌మెష్‌తో విగ్రహ మౌలిక రూపాన్ని తయారు చేసుకొని బాంబే మట్టి, సుతిలి పౌడర్ మిశ్రమంతో విగ్రహానికి తుది రూపమిస్తారు. అనంతరం చక్కటి రంగులతో అలంకరిస్తారు. ఇలా తయారైన విగ్రహం అన్ని జాగ్రత్తలు తీసుకుంటే పీవోపీ కంటే బలంగా ఉంటుందని, పింగాణీలా మెరిసిపోతుందని శిల్పి రాజేంద్రన్ తెలిపారు. 4 గంటల పాటు ఏకధాటిగా వర్షం కురిసినా విగ్రహం చెక్కు చెదరదని, కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ట్రాలీ మీద ఊరేగించవచ్చని చెప్పారు. ఖైరతాబాద్ గణేశుడి విగ్రహాన్ని మట్టితో ప్రతిష్ఠిస్తున్నామని ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ చైర్మన్ సింగరి సుదర్శన్, కన్వీనర్ సందీప్‌రాజ్ తెలిపారు. గురువారం సాయంత్రం గణేశుడి మండపం వద్ద కమిటీ సభ్యులు సింగరి రాజ్‌కుమార్, బాల్‌కుమార్, మహేశ్ యాదవ్‌తో కలిసి మీడియాకు వివరాలు వెల్లడించారు. భారత అత్యున్నత న్యాయస్థానం మార్గదర్శకాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు కర్రపూజ నిర్వహిస్తామని, వారం, పది రోజుల్లో విగ్రహ నమూనాను విడుదల చేస్తామని తెలిపారు.

## కృష్ణా డెల్టాకు నీటిని విడుదల చేసిన మంత్రి అంబటి రాంబాబు



అమరావతి, జూన్ 10:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు కృష్ణా డెల్టాకు సాగునీటిని విడుదల చేశారు. ఖరీఫ్ పంట కోసం కృష్ణా డెల్టాలోని ఆయకట్టుకు నీటిని విడుదల చేశారు. కృష్ణా తూర్పు డెల్టాకి 1500 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకి 500 క్యూసెక్కులు సాగునీరు విడుదలైంది. కృష్ణా డెల్టా చరిత్రలో ముందుగానే సాగునీటిని విడుదల చేయడం రికార్డు. నెలరోజుల ముందే సాగునీటిని ప్రభుత్వం విడుదల చేసింది. కృష్ణా డెల్టా పరిధిలో 13 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. కృష్ణా డెల్టా పరిధిలో కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాలు ఉన్నాయి. పులిచింతలలో పుష్కలంగా నీరు ఉండటంతో 35 టీఎంసీల సాగునీరు అందుబాటులోకి వచ్చింది.

# స్త్రీ శిశు సంక్షేమానికి, అభివృద్ధికి గత 8 సంవత్సరాలుగా కేంద్రం అవిరళ కృషి చేస్తోంది -డా. మహేంద్రభాయ్ ముంజపరా

న్యూఢిల్లీ, జూన్ 10:ఈ దేశంలోని మహిళలు మరియు పిల్లలను ప్రోత్సహించడం, రక్షించడం, సాధికారత కల్పించడం కోసం 8 సంవత్సరాలుగా అవిశ్రాంతంగా నిబద్ధతతో కేంద్ర ప్రభుత్వం కృషి చేసిందని కేంద్ర మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి డా. మహేంద్రభాయ్ ముంజపరా అన్నారు.

ఈరోజు విశాఖపట్నంలో ఆశావాహ జిల్లాలపై సౌత్ జోనల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ మహేంద్ర భాయ్ ముంజపరా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ మహిళలు మరియు బాలికలను హింస మరియు వేధింపుల నుండి రక్షించడానికి అంకితభావంతో పని చేస్తోందన్నారు. అదే విధంగా నేరాలను నివేదించేందుకు అడ్డంకిగా ఉన్నఇబ్బందులను సవాలు చేస్తూ సురక్షితమైన సమాజాన్ని నిర్మించేందుకు కేంద్రం కృషి చేస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు అధికారులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

2015 సంవత్సరం నుంచి దేశవ్యాప్తంగా 708 'వన్ స్టాప్ సెంటర్‌లు' అందుబాటులోకి వచ్చాయని, లింగ ఆధారిత హింస నుంచి బయటపడిన వారికి ఇవి ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. దేశ వ్యాప్తంగా 5.2 లక్షల మంది మహిళలకు ఈ వన్ స్టాప్ సెంటర్‌ల ద్వారా మద్దతు లభించిందని ఆయన తెలిపారు.

కేంద్రం ఏర్పాటు చేసిన నిర్భయ నిధి 34 కొత్త ప్రాజెక్టులు/స్కీమ్‌ల ఏర్పాటుకు మద్దతిచ్చిందని, ఈ మొత్తం దాదాపు రూ. 10 వేల కోట్లకు చేరిందని మంత్రి అన్నారు. మహిళలకు రక్షణ భద్రతను పెంపొందించడంతో పాటు, బహిరంగ ప్రదేశాలను సైతం వారికి సురక్షితమైనదిగా చేయడం ఈ నిధి ముఖ్యోద్దేశమని ఆయన తెలిపారు.

ఆరోగ్యం మరియు శ్రేయస్సుకు పోషకాహారం కేంద్ర బిందువుగా ఉంటుదన్న మంత్రి మానవ వనరుల అభివృద్ధి, ఉత్పాదకత పెరుగుదలకు తోడ్పడుతుందని, తద్వారా అంతిమంగా జాతీయ వృద్ధికి నేరుగా అనుసంధానం చెందుతుందనే వాస్తవాన్ని గ్రహించాలన్నారు. గత 5 సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తలకు దాదాపు 12 లక్షల గ్రోత్ మానిటరింగ్ పరికరాలను మరియు 11 లక్షలకు పైగా స్మార్ట్‌ఫోన్‌లను పంపిణీ చేసిందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం రూపొందించిన ఖూఊంఔ ట్రాకర్ ద్వారా పాలనను మెరుగుపరచడంతో పాటు పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించడానికి, మరియు చికిత్స చేయడానికి ఇవి ఎంతగానో ఉపయోగ పడతాయని ఆయన అన్నారు.

దేశవ్యాప్తంగా 12 లక్షలకుపైగా పక్కా అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు ఉన్నాయని, 11 లక్షలకు పైగా కేంద్రాల్లో ఫంక్షనల్ టాయిలెట్లు ఉన్నాయని, మిగిలిన అన్ని అంగన్‌వాడీల్లో మౌలిక సదుపాయాలను పటిష్టం చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ తో పాటు 'ఆత్మనిర్భర్ భారత్' లో భాగంగా ప్రధానమంత్రి ముద్రా యోజన, స్టాండ్ అప్ ఇండియా, స్టార్ట్-అప్ ఇండియా మరియు ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన వంటి పథకాల ద్వారా మహిళల నేతృత్వంలోని కుటుంబాల అభివృద్ధికి కేంద్రం కృషి చేస్తోందన్నారు.

ఒకే గొడుగు కిందకు ప్రభుత్వ లక్ష్యాలైన పోషణ, శక్తి మరియు వాత్సల్యలను తీసుకురావడం ద్వారా మహిళలు మరియు పిల్లల సాధికారత, భద్రత మరియు రక్షణకు భరోసా, సంపూర్ణ మరియు సమతుల్య పోషకాహారాన్ని ప్రోత్సహించడంలో ప్రభుత్వ కృషిని మంత్రి వివరించారు.

కేంద్ర మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ ఇందేవర్ పాండే మాట్లాడుతూ దేశంలోని అన్ని ప్రాంతాలలో సమగ్ర అభివృద్ధి జరగాలని కేంద్ర ప్రభుత్వం కోరుకుంటోందని అన్నారు.

భారతదేశం ప్రపంచంలోనే అత్యంత యువ జనాభా కలిగిన దేశాలలో ఒకటైనందువల్ల, దేశం సుభిక్షంగా, ఆరోగ్యవంతంగా అభివృద్ధి చెందేందుకు అవసరమైన పోషకాహార అవసరాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. దేశంలోని పోషకాహార అవసరాలపై కేంద్రం ఎక్కువ దృష్టి పెట్టిందని అన్నారు. ' శిశువు దేశం యొక్క ఆస్తి' అని ఆయన వ్యాఖ్యానించారు. పోషన్ ట్రాకర్‌ను సరిగ్గా ఉపయోగించడం ద్వారా పిల్లల ఆరోగ్య స్థితిని సులభంగా అంచనా వేయవచ్చన్నారు. దేశవ్యాప్తంగా జిల్లాల వారీగా సరైన ఫీడ్ బ్యాక్ ను పొందేందుకు పోషన్ ట్రాకర్ ఎంతగానో ఉపయోగపడుతుందని, తద్వారా అంగన్‌వాడీ మరియు పంచాయతీ స్థాయిలలో అవసరాలు మరియు ఆకాంక్షలపై దృష్టి సారించేందుకు దోహద పడుతుందని వివరించారు. పోషణ్ అభియాన్ అమలులో రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి అంశాలపై మరింత దృష్టి సారించాలని ఆయన కోరారు. దేశవ్యాప్తంగా విస్తరించిన అంగన్‌వాడీ నెట్‌వర్క్ ద్వారా 0-6 ఏళ్లలోపు 54% మంది పిల్లలు కవర్ అవుతున్నారని ఆయన సూచించారు.

పట్టణ ప్రాంతాలలో, ప్రత్యేకించి, మురికివాడలు మరియు వెనుకబడిన ప్రాంతాలలో, 3-6 సంవత్సరాల మధ్య పిల్లల పౌష్టికాహారం మరియు విద్యా అవసరాలు సరిగ్గా పరిష్కరించబడాలనే విషయాన్ని గుర్తుంచుకోవాలని శ్రీ పాండే అన్నారు. విద్యతో పాటు పోషణ్‌ను విజయవంతంగా అమలు చేయడానికి మరింత అర్హత మరియు శిక్షణ పొందిన అంగన్‌వాడీలను కలిగి ఉండాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

కేంద్రం అమలు చేస్తున్న మిషన్ వాత్సల్య గురించి మాట్లాడుతూ దత్తత విధానాలు మరియు జువెనైల్ జస్టిస్ నియమాల సవరణలను వివరించారు. మిషన్ శక్తి గురించి మాట్లాడుతూ దేశం యొక్క ఉత్పాదకత మరియు వృద్ధి రేటును పెంపొందించేందుకు అధిక సంఖ్యలో మహిళల భాగస్వామ్య అవసరాన్ని వివరించారు.

విశాఖపట్నం గురించి మాట్లాడుతూ పట్టణ పరిసర ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందినప్పటికీ, జిల్లాలో అభివృద్ధికి దూరంగా ఉన్న గిరిజన ప్రాంతాలు చాలా ఎక్కువగా ఉన్నాయని, అవి వెనుకబడి ఉన్న ప్రాంతాలు కావడం వల్ల నగరంలో ఆశావాహ జిల్లాల సదస్సు నిర్వహించాల్సిన అవసరం ఎంతైన ఉందని శ్రీ పాండే అన్నారు.

ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆశావాహ జిల్లాల కలెక్టర్లు మరియు జిల్లా మేజిస్ట్రేట్‌లు, వారి వారి జిల్లాల్లో స్త్రీ మరియు శిశు సంక్షేమానికి, అభివృద్ధికి అమలు చేస్తున్న చర్యలను వివరించారు.

ఈ సమావేశంలో నీతి ఆయోగ్ ఆశావాహ జిల్లాల కార్యక్రమాల మిషన్ డైరెక్టర్, శ్రీ రాకేష్ రంజన్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి. ఉషా శ్రీచరణ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీమతి. ఒఖీ అనురాధ, (చిఅఅ) అదనపు కార్యదర్శి శ్రీమతి అదితి దాస్ రౌత్ , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దక్కని గొర్రెలను అధిక సంఖ్యలో పెంచి భవిష్యత్ తరాలకు అందించాలి : హరీశ్ రావు

మెదక్, జూన్ 10 (నేటినిజం ప్రతినిధి):అత్యధిక న్యూట్రిషన్ కలిగి ఉన్న దక్కని గొర్రెలను అధిక సంఖ్యలో పెంచి భవిష్యత్ తరాలకు అందించాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి క్లస్టర్ రైతు వేదికలో గొర్రెలకు నట్టల నివారణ మాత్రలు వేసి.. దక్కని జాతి గొర్రెల అభివృద్ధి పథకం లబ్ధిదారులు, క్షేత్ర సహాయ కుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. జిల్లా ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన దక్కని గొర్రెల మాంసాన్ని అందించేందుకు సిద్దిపేట పట్టణంలోని నాన్‌వెజ్ మార్కెట్లో రెండు స్టాళ్లను ఏర్పాటు చేస్తామన్నారు. మిట్టపల్లి గ్రామానికి చెందిన గొల్ల, కురుమలు దక్కని గొర్రెల మాంసాన్ని విక్రయించాలన్నారు. అనంతరం సిద్దిపేట మున్సిపాలిటీ పరిధి లోని 16వ వార్డులో పట్టణ ప్రగతి కార్యక్ర మంలో రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు పాల్గొన్నారు. 40 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మా ణానికి మంత్రి హరీశ్ రావు శంకుస్థాపన చేశారు.



# ఆయుష్మాన్ భారత్ పథకంపై ప్రజలకు వివరించాలి : కేంద్ర మంత్రి డా.భారతి ప్రవీణ్

అమరావతి, జూన్ 10:కేంద్ర ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ ఔఖీ జిల్లాలో పర్యటించారు. ఈరోజు ఉదయం బీజేపీ ఔఖీ జిల్లా పదాదికారులతో కేంద్ర మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రజలకు చేరనియ్యకుండా, ఆరోగ్యశ్రీ పేరుతో మోసం చేస్తుందన్నారు. ఈ విషయాన్ని ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్ళి ప్రజలను చైతన్య పరచాలన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకంలో 5 లక్షల జీవిత భీమా పథకం ఉంటే, ఆరోగ్య శ్రీ ద్వారా జీవితభీమా సౌకర్యం లేదన్నారు.

ఆరోగ్యశ్రీ లో కేవలం 150000 (ఒక లక్ష యాభై వేలు) వరకే వైద్యం చేయించుకోవడానికి అవకాశముందన్నారు.

తాను ప్రతి 3 నెలలకు ఒకసారి ఈ జిల్లాకు పర్యటనకు వస్తానని, కార్యకర్తలకు అండగా ఉంటానని, ఉన్న సమస్యలు పార్టీ కార్యాలయంలో గ్రీవియన్స్ బాక్స్ ఏర్పాటు చేసి తన దృష్టికి తేవాలని జిల్లా అధ్యక్షులు బబ్బూరి శ్రీరామ్ కు ఆదేశించారు.. నరేంద్ర మోడీ దేశంలో ఉన్న మొత్తం ప్రజలకు రెండు సార్లు కరోనా వ్యాక్సిన్ ఇవ్వడం ద్వారా దేశం నుండి కరోనాను తరిమేశారన్నారు.

ఈసందర్భంగా ఔఖీ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు ధరణికోట వెంకట రమణ జగ్గయ్యపేట లో పొల్యూషన్ గురించి కేంద్ర మంత్రికి వివరించి వినతి పత్రం అందజేశారు.

దానిపై స్పందించిన మంత్రి తప్పకుండా జరుగుతున్న పరిణామాలపై చర్యలు తీసుకుంటామని, మంత్రి స్వయంగా జగ్గయ్యపేటకు వచ్చి పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సభాధ్యక్షులుగా జిల్లా అధ్యక్షులు బబ్బూరి శ్రీరామ్ వ్యవహరించగా, పాకా సత్యనారాయణ, పాతూరి నాగభూషణం, వామరాజు సత్య మూర్తి, మాగంటి సుధాకర్ యాదవ్, అడ్డూరి శ్రీరామ్, జిల్లా పదాధికారులు, మోర్చా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 9 వరకు గణేశ్ ఉత్సవాలు

హైదరాబాద్, జూన్ 10:ప్రజల సంప్రదాయం, మనోభావాలు దెబ్బతిన కుండా గణేశ్ నవరాత్రోత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ భగవంత్‌రావు కోరారు.

సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 9వ తేదీ వరకు గణేశ్ ఉత్సవాలు జరుగుతాయన్నారు

.ప్రభుత్వం అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి గణశ్ ఉత్సవాలపై అందరి అభిప్రాయాలు తీసుకోవాలని, ఎలా ంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ సారి కూడా ప్రతిమలను సాగర్‌లోనే నిమజ్జనం చేస్తామని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో విశ్వహిందు పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు రామరాజు, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఉపాధ్యక్షుడు కరోడి మల్, ప్రధాన కార్యదర్శి శశిధర్, కార్యదర్శులు బుచ్చిరెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు..

తిరుమల, జూన్ 10: సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 62వ జన్మదినం సందర్భంగా శుక్రవారం తిరుమలలో అఖిలాండం వద్ద బాలకృష్ణ అభిమానులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ ఆధ్వర్యంలో 1001 కొబ్బరికాయలు కొట్టి ఆరు కేజీల కర్పూరంతో హారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

. ఈ సందర్భంగా రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ మాట్లాడుతూ? నందమూరి బాలకృష్ణ జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం తిరుమలలో అఖిలాండం వద్ద మొక్కులు తీర్చుకోవడంతోపాటు వివిధ కార్యక్రమాలు చేయడం జరిగిందని వివరించారు. నందమూరి బాలకృష్ణ సినీ రంగంలో, రాజకీయ రంగంలో తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నారన్నారు.

## 11న ఖమ్మం లో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌తో కలిసి ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ విస్తృత పర్యటన

ఖమ్మం, జూన్ 10: (నేటినిజం ప్రతినిధి):పర్యటన వివరాలు :

ఉదయం : 9 గంటలకు హెలికాప్టర్ ద్వారా ఖమ్మం చేరుకుంటారు.

9:15 గంటలకు : లకారంలో నూతనంగా నిర్మించిన కేబుల్ బ్రిడ్జి తో పాటు ఫౌంటైన్, ఎల్ఈడీ లైటింగ్ ను ప్రారంభిస్తారు

9:45 గంటలకు : రఘునాథ పాలెం లో నిర్మించిన సుడా పార్క్ ను ప్రారంభిస్తారు.

10:15 గంటలకు : టేకులపల్లిలోని కేసిఆర్ టవర్స్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, తెలంగాణ క్రీడా ప్రాంగణం, పట్టణ ప్రకృతి వనంను ప్రారంభిస్తారు

10:45 గంటలకు : సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు

మధ్యాహ్నం 12 గంటలకు : పాత మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేంద్ర గ్రంథాలయంను ప్రారంభిస్తారు

12:20 గంటలకు : నగరంలో ఐటీ హబ్ నుంచి జెడ్పీ సెంటర్ వరకు నిర్మించిన ఫుట్ పాత్ ను ప్రారంభిస్తారు

12:40 గంటలకు : ఖమ్మం నూతన మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంను ప్రారంభిస్తారు.

1:15 గంటలకు : దానావాయి గూడెం లో ఎఫ్ఎస్టీపి ను ప్రారంభిస్తారు.

1:35 గంటలకు : ప్రకాష్ నగర్ లో వైకుంతధామంను ప్రారంభిస్తారు

2:00 గంటలకు : శ్రీనివాస్ నగర్ లో మానవ వ్యర్థ పదార్థాలను శుద్ధి చేసే కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు.

2:15 గంటలకు : ధంశలపురం వద్ద ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ వారి నర్సరీ ను ప్రారంభిస్తారు. అనంతరం భోజనం విరామం తరువాయి తిరిగి హైదరాబాద్ బయల్దేరి వెళ్తారు

## ప్రజాశక్తితో పోలీసుల ఆలోచనను మారుస్తాం : చంద్రబాబు

అమరావతి, జూన్ 10: రాష్ట్రంలో జరుగుతున్న అరాచకపాలనకు అడ్డుకట్ట వేయకపోతే పోలీసుల ఆలోచనను ప్రజాశక్తి తో మారుస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు వెల్లడించారు. క్విట్ జగన్ -సేవ్ ఆంధ్రప్రదేశ్ పేరిట ముద్రించిన బుక్‌లెట్‌ను టీడీపీ ఏపీ కార్యాలయంలో చంద్రబాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను తిలకించారు.

ఆయన మాట్లాడుతూ ఏపీలో కొత్త డీజీపీ వచ్చిన తరువాత అరాచకాలు మరింత పెరిగాయని ఆరోపించారు. శాంతి భద్రతలను పరిరక్షించవలసిన పోలీసులు రాజ్యాంగ హక్కులను ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు.

ప్రశ్నించేవారిపై కేసులు నమోదు చేస్తారా అని ప్రశ్నించారు. ఇప్పటికే రాష్ట్ర పోలీసులు ప్రజల్లో చులకన య్యారని, ప్రజల్లో పోలీసు వ్యవస్థపై గౌరవం పోయిందని అన్నారు. మాచర్ల, ఆత్మకూరు నియోజకవర్గంలో అనేక కుటుంబాలు వైసీపీ ధాష్టికాల వల్ల వేరే ప్రాంతాల్లో బ్రతుకుతున్నారని తెలిపారు.

వైఎస్ వివేకా హత్య కేసులో సంబంధమున్న శ్రీనివాస్‌రెడ్డి, గంగిరెడ్డి, గంగాధర్ రెడ్డి అనే వ్యక్తులు అనుమానస్పద స్థితిలో మరణాల వెనుక ఉన్న కారణాలను ఎందుకు అన్వేషించడం లేదని పోలీసులను ప్రశ్నించారు.

వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 60 మంది టీడీపీ కార్యకర్తలు హత్యకు ప్రత్యర్థుల చేతిలో హత్యకు గురయ్యారని, 4వేల మంది టీడీపీ కార్యకర్తలపై కేసులు నమోదు చేశారని ఆరోపించారు.

శాంతియుతంగా ఉండే రాష్ట్రాన్ని మూడేళ్లలో వల్లకాడు చేశారని చంద్రబాబు మండిపడ్డారు. ప్రభుత్వాన్ని కట్టడి చేయకుంటే రాష్ట్రం అంధకారమవుతుందని పేర్కొన్నారు.

## మాస్క్ లేకుండానే గ్రామస్థులతో మాట్లాడిన చైనా అధ్యక్షుడు

బీజింగ్, జూన్ 10: చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ మాస్క్ లేకుండా కనిపించారు. సిచువాన్ ప్రావిన్సు పర్యటనలో ఆయన గ్రామస్థులతో మాట్లాడారు. అధికారులు కూడా మాస్క్ ధరించకుండానే అధ్యక్షుడితో సంభాషించారు. కానీ మరో వైపు షాంఘైలో మాత్రం కఠిన కోవిడ్ ఆంక్షలను అమలు చేస్తున్న విషయం తెలిసిందే. బుధవారం సిచువాన్‌లోని మిషాన్‌లో జిన్‌పింగ్ పర్యటించారు. గ్రామంలో తనిఖీలు చేస్తున్న సమయంలో ఆయన మాస్క్ ధరించలేదు. సర్కిల్‌గా మారిన జనం మధ్యలో నిలబడి జిన్‌పింగ్ వారితో మాట్లాడారు. స్థిరమైన, ఆరోగ్యమైన ఆర్థిక వాతావరణాన్ని ఏర్పాటు చేసేందుకు అన్ని శాఖలు కలిసి పనిచేయాలని ఆయన అన్నారు. ఇటీవల కఠినమైన కోవిడ్ ఆంక్షల వల్ల అధ్యక్షుడు జిన్‌పింగ్‌పై కొంత వ్యతిరేకత వచ్చింది. అయితే అధ్యక్షుడిగా మూడవ సారి కూడా పోటీలో నిలిచేందుకు జిన్‌పింగ్ ఆసక్తిగా ఉన్న విషయం తెలిసిందే.

ఆహ్వానము

ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్
మహిళా విభాగం, గుంటూరు వారి ఆధ్వర్యంలో

డా.శ్రీమతి మైలవరపు లలితకుమారి రచించిన
శ్రీరంగనాథ రామాయణము - ప్రేయోరసపోషణము
గ్రంథావిష్కరణ సభ

20-6-2022 సోమవారం సాయంత్రం గం.6.30 ని.లకు

వేదిక : అన్నమయ్య కళావేదిక,
శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం, బృందావనగార్డెన్స్, గుంటూరు

సభా కార్యక్రమము

అధ్యక్షులు : 'సారస్వతకళానిధి' డాక్టర్ వెలువోలు నాగరాజ్యలక్ష్మి
విశ్రాంతప్రాచార్యులు, ప్రభుత్వ మహిళా కళాశాల, గుంటూరు

జ్యోతి ప్రజ్వలన: శ్రీ సి.హెచ్.మస్తానయ్య, దేవస్థానపాలకమండలి అధ్యక్షులు

ముఖ్య అతిథి (గ్రంథావిష్కరణ) : ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ
అజో-విభో-కందాళం-ఫౌండేషన్, USA.,

ఆశీస్సులు : 'ఆధ్యాత్మిక శిరోమణి' శ్రీమతి గద్దె రామతులశమ్మ
దేవస్థానపాలకమండలి గౌరవ అధ్యక్షురాలు

ప్రధానవక్త : ఆర్షవిద్యావిశారద, తిరుప్పావై అమృతవర్షిణి, శ్రీవ్రతపరాయణ,
డాక్టర్ శ్రీమతి కోగంటి వేంకట శ్రీరంగనాయకి
విశ్రాంతప్రాచార్యులు, శ్రీ శారదనికేతన్

ఆత్మీయ అభిభాషణం: డాక్టర్ కె.డి.యస్.శాస్త్రి
విశ్రాంత సహాచార్యులు, డా॥కె.వి.కె.సంస్కృత కళాశాల
డాక్టర్ రామడుగు వేంకటేశ్వరశర్మ
విశ్రాంత తెలుగు అధ్యాపకులు, యస్.జె.కె.కళాశాల








9

"ఈ నవలలో ఎన్నో పాత్రలు. కొన్ని సజీవ పాత్రలు. మరికొన్ని మాజీ ప్రధాని పీ.వీ. రాసిన 'లోపలి మనిషి' నవలలోలాగ సజీవ పాత్రలను కలగా పులగం చేసిన చిత్రణ. కొన్ని ఊహాత్మక పాత్రలు. కొన్ని ఆదర్శ పాత్రలు. వీటిక్కూడా మూలరూపాలు... లేకపోలేదు" అని రచయిత బి.యస్. రాములు అన్నారు. ఆలోచింపజేసి, చైతన్య పరచే ఈ 'చూపు' నవలను ప్రతిరోజు నేటినిజం పాఠకులకోసం...

– సంపాదకులు.

# మలుపు






జయ పెళ్ళై వెళ్లిపోయిన్నుంచి మనోజ్‌లో ఏదో వెలితి... ఇల్లు ఖాళీ చేసినట్టుగా గుండె ఖాళీ అయిపోయింది..

భాస్కర్ అంకుల్ ఇలా చేస్తాడని ఊహించలేకపోయాడు మనోజ్. మనోజ్ ఆలోచనలన్నీ జరిగిన సంఘటనల మీదే. దేనిమీద ధ్యాస లేకుండా పోయింది.

జయ భర్త రత్నాకర్ యువకుడే. అప్పటికే కాంట్రాక్టర్. ఓ రైస్ మిల్ కూడా వుందట. రియల్ ఎస్టేట్‌లో మంచి పార్టీగా పేరుందట. ఒక్కొక్కటి తెలుస్తున్న కొద్దీ మనోజ్‌లో ఏదో నిరాశ. ఎందుకు ఇద్దరు కలిసి ఇల్లు విడిచి పారిపోలేకపోయాం... అని తన మీద తనకే కసి, కోపం, బాధ... తాను కూడా సంపాదించాలి... తాను కూడా ఎదగాలి... రత్నాకర్ లాగా తల్లిదండ్రులు సంపాదించింది తనకు ఏమీ లేదు. అయినా ఎదగాలి... తనను తాను నిరూపించుకోవాలి...

తాను ఎదగకపోతే తన ప్రేమ నిర్వీర్యమవుతుంది... జయ దృష్టిలో తాను అసమర్థడవుతాడు... తమ ప్రేమ పెళ్లి దాకా రాకపోవడమే మంచిదైందని జయ అనుకుంటుంది... తనను అసమర్థుడని భావించుకుంటుంది. అలా జరగడానికి వీల్లేదు.. జయ హృదయంలో తాను అసమర్థుడిగా ముద్ర పడ్డం తనకిష్టం లేదు. తన ప్రేమ జ్ఞాపకాలు హృదయం నిండా జయ జీవితమంతా తలచుకోవాలి.

తమ ప్రేమ నిజమైన ప్రేమగా ఇద్దరి హృదయాల్లో నిలిచిపోవాలంటే... తాను కూడా రత్నాకర్ స్థాయికి ఎదగాలి అనుకున్నాడు మనోజ్. అందుకు ఏం చేయాలి... బాగా సంపాదించాలి అని నిర్ణయించుకున్నాడు. అందుకు ఎంతో పెట్టుబడి కావాలి. ప్రతిది పెట్టుబడితో ముడిపడి వుంది. ఈ ఆలోచన రావడంతో ఇన్నేళ్లు ఉద్యోగం చేసినా ఏమి సంపాదించని నాన్నపై కోపం మొదటిసారిగా కలిగింది మనోజ్‌కు. అంతలోనే నాన్నను ఎందుకు తిట్టుకున్నానని బాధపడిపోయాడు.

మళ్లీ స్టడీ కంటిన్యూ చేయాలని ఉస్మానియా యూనివర్సిటీలో రీసెర్చ్ స్కాలర్‌గా చేరిపోయాడు మనోజ్. రిస్క్ లేని ప్రేమలనైనా పెళ్లికి అంగీకరించడానికి పెద్దలకు దేవుడు ఎప్పుడు సద్బుద్ధి కలిగిస్తాడో... అని మనోజ్ విచారిస్తూనే ఉన్నాడు.

వాళ్లకున్నది ఏమిటి? తమకు లేనిదేమిటి? ఎవరూ ఫలానా కులంలో ఫలానా వారి ఇంట్లో పుట్టాలని కోరుకొని పుట్టరు కదా! దీనికి పరిష్కారం లేదా? వాళ్లకన్నా అన్ని రంగాల్లో తాను ఎదగలేడా? తన ఎదుగుదల చూసి భాస్కర్ అంకుల్ జయకు వేరే పెళ్లి చేసి తప్పు చేశానని బాధపడాలంటే ఏం చేయాలి? అదే పనిగా ఆలోచిస్తున్నాడు మనోజ్. అదే లోకంగా మారిపోయింది. ప్రేమను గెలుచుకోవడానికి ప్రేమించుకోవడం ఒక్కటే చాలదా? అయితే ఇంకా ఏం కావాలి? తల బద్దలవుతున్న ప్రశ్నలు రేకెత్తి నప్పుడల్లా ప్రొఫెసర్ లక్ష్మీపతి వద్దకు వెళ్లి లోకాభిరామాయణం చర్చిస్తున్నాడు.

ప్రొఫెసర్ లక్ష్మీపతి వద్ద రీసెర్చి చేస్తున్న మరో ఇద్దరు స్కాలర్లు విజయ్, అరుణ్‌లు రీసెర్చ్ స్కాలర్స్ హాస్టల్‌లో ఉంటున్నారు. మనోజ్‌కు తోడయ్యారు. ముగ్గురూ కలిసి చర్చించుకుంటున్నారు. కలిసి తిరుగుతున్నారు. ఓయు మెయిన్ లైబ్రరీలో కాసేపు కూర్చుంటారు. పైన ఐ.సి.ఎస్.ఎస్.ఆర్‌లో సెమినార్ జరుగుతుంటే వెళుతుంటారు. ప్రొఫెసర్ లక్ష్మీపతితో చర్చిస్తుం టారు. ప్రొఫెసర్ వద్దకు వచ్చే ఇతర ప్రొఫెసర్లతో చర్చిస్తూ స్నేహం చేస్తుంటారు. అమెరికాకు, ఇండియాకు మధ్య ఇంత వ్యత్యాసాలు ఎందుకు వచ్చాయని అరుణ్ అడగడంతో దాని నేపథ్యం, తేడాలు, చరిత్ర పరిణామాలు చెప్తూ విద్యా వ్యవస్థ అక్కడికి, ఇక్కడికీ గల మౌలిక తేడాలు వివరించాడు ప్రొఫెసర్ లక్ష్మీపతి.

"అరుణ్!... యూరప్, అమెరికా, తదితర దేశాల్లో స్త్రీలు, పురుషులు ప్రతి ఒక్కరు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్ణయించుకుంటరు. నూతనంగా ఆలోచిస్తరు. ఇన్నోవేటివ్, క్రియేటివ్ థింకింగ్‌తో అనేక రంగాల్లో ఆవిష్కరణలు చేస్తారు. అక్కడి విద్యా విధానం ప్రైమరీ స్కూల్ నుండే ఇందుకు అనువుగా రూపొందించుకున్నరు. పరిశీలన, పరిశోధన, ఆటపాటల ద్వారా అక్కడి విద్యావిధానం సాగుతుంది. మన దగ్గర జ్ఞాపక శక్తి మీద ఆధారపడి విద్య కొనసాగుతుంది. కనుక చదివింది నేర్చుకొనే అనుచరులుగా మారుతున్నరు. అయినప్పటికీ మనవాళ్ళ అన్ని రంగాల్లో ఎదుగుతున్నరు...

ఉన్నత విద్య అందుబాటులోకి వస్తున్న కొద్దీ ఇతర దేశాల్లో లాగే మన దేశంలో ఉద్యోగాలు సంపాదించినంకనే పెళ్ళి చేసుకుంటమని స్వయంశక్తితో నిలబడాలని మహిళలు కోరుకుంటున్నరు. ఇందుకు పెళ్ళి కాస్త వాయిదా పడవచ్చు. మా కాలంలో చిన్నప్పుడే డిగ్రీ ఫస్టియర్‌లో ఉన్నప్పుడే పెళ్లిలయినయి. ఇప్పుడు యూరప్, అమెరికాల్లో వలెనే మన దేశంలో కూడా పెళ్లిళ్లు రకరకాల కారణాలతో ఆలస్యమవుతున్నయి...

"అమెరికాలో పెళ్ళిల్లు ఆలస్యం కావడానికి కారణం వారు స్వయంగా జీవితంలో స్థిరపడి ఏదైనా సాధించాలని కోరుకోవడమే. 12వ తరగతి తర్వాత అక్కడ తల్లిదండ్రులు కష్టపడి చదివించే బాధ్యత పూర్తయిపోతుంది. ఆడపిల్లలైనా, మగవాళ్ళయినా స్వయంగా సంపాదించుకుంటూ ఉన్నత విద్య అభ్యసించాలె. మన దేశంలో ఎంత చదువైనా తల్లిదండ్రులే చదివిస్తున్నరు. పిల్లల భవిష్యత్తు కోసమే వెచ్చిస్తున్నారు. మీరే వారి కళ్ళల్లోని వెలుగు దీపాలు. మీ కోసం, మీ భవిష్యత్ కోసం వారు ఎన్నో సుఖాలు, సౌఖ్యాలు, సంతోషాలు వదులుకుంటున్నరని మర్చిపోవద్దు. మీ ఎదుగుదలే వారి జీవిత లక్ష్యం. అందువల్లే మీరు ఇలా స్వేచ్ఛగా, హాయిగా చదువుకోగలుగుతున్నరు..."

అలా ముగ్గురు స్కాలర్లు కలిసి తిరిగినా సివిల్ సర్వీసెస్ కోచింగ్ మనసుకు ఎక్కడంలేదు మనోజ్‌కు. చదువుమీద, ఉద్యోగం మీద ఆశ వదులుకున్నాడు. ఉస్మానియా యూనివర్శిటీ లైబ్రరీలో కూర్చొని పుస్తకం పట్టుకొని కూర్చున్నా అవే ఆలోచనలు...

అది గమనించి అరుణ్, విజయ్‌లు మనోజ్‌ను మాటల్లోకి దించు తుంటారు.

"మన ఉస్మానియా యూనివర్శిటీ ఆర్ట్స్ కాలేజీ మెయిన్ బిల్డింగ్ ఎంత గంభీరంగా కనపడుతున్నది? 1918లో కట్టినప్పటికీ ఇప్పటికీ కొత్తగా కన్పిస్తున్నది. కాలేజిముందు చక్కని లాన్, ఒకవైపు యూనివర్శిటీ మెయిన్ లైబ్రరీ, మరొకవైపు ల్యాండ్‌స్కేప్ గార్డెన్... ఒకప్పుడు దేశంలోనే ఏడవ గొప్ప యూనివర్శిటీగా గుర్తింపు పొందిందట..." అన్నాడు అరుణ్.

ఎందరో విద్యార్థులు అటూ ఇటూ నడుస్తున్నారు. లాన్‌లో కూర్చొని మాట్లాడుకుంటున్నారు.

"ఈ ఉస్మానియా క్యాంపస్ వందేళ్ళుగా అనేక ఉద్యమాలకు పుట్టినిల్లు. నూతన ఆలోచనలను, నూతన జీవితాలు మలుపు తిరిగేది ఇక్కడే. పి. వి. నరసింహారావు... మొదలైన ఆనాటి విద్యార్థులు నైజాం వ్యతిరేక జాతీయ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నందుకు యూనివర్శిటీ నుండి తీసివేస్తే నాగపూర్ యూనివర్శిటీలో చేరి చదువుకున్నడు." అన్నాడు విజయ్.

"ఆ తర్వాత 1969 జై తెలంగాణ ఉద్యమానికి యూనివర్శిటీ కేంద్రంగా మారింది. ఖమ్మంలో ఉద్యమం ప్రారంభమైనా ఓయూ క్యాంపస్సే మెయిన్ సెంటర్ అయిపోయింది... ఆనాటి విద్యార్థి నాయకులు ఎందరో తర్వాతి కాలంలో ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా, ప్రొఫెసర్‌లుగా, న్యాయమూర్తులుగా ఎదిగిన్రు. ప్రొఫెసర్ లక్ష్మీపతి, సత్యనారాయణ కూడా ఆనాటి ఉద్యమంలో సీరియస్‌గా తిరిగి జైళ్లకు పోయినోళ్లే" అన్నాడు అరుణ్.

''ఇలాంటి ప్రొఫెసర్ల సహకారంవల్లనే చూసీచూడనట్లుగా ఉండటం వల్లనే యూనివర్శిటీ హాస్టళ్లలో నాన్‌బోర్డర్స్‌గా ఉంటూ ఎంతోమంది అనేక రంగాల్లో ఎదిగిన్రు, ఎదిగించిన్రు." అన్నాడు విజయ్ చరిత్రను గుర్తు చేస్తూ.

విజయ్, అరుణ్‌లతో పాటు పీజీ రీసెర్చ్ స్కాలర్స్ హాస్టల్లో ఉండమని సలహా ఇచ్చారు లక్ష్మీపతి. ఆ వాతావరణంలో చర్చలు, ఉద్యమాలు తప్ప నిరంతరంగా చదువుకోవడం సాధ్యం కాదని మాణికేశ్వర్ నగర్‌లో రూం కిరాయికి తీసుకున్నాడు మనోజ్.

ఉస్మానియా యూనివర్సిటీలో నేచరల్ రిసోర్సెస్ అండ్ డెవలప్‌మెంట్ అనే అంశంపై యూజీసీ ఫండ్స్‌తో లైబ్రరీపైన ఐ.సీ.ఎస్.ఎస్.ఆర్ హాల్లో జాతీయ సెమినార్ జరుగుతోంది. ప్రొఫెసర్ లక్ష్మీపతి దాని నిర్వాహకుల్లో ఒకరు. తప్పకుండా రమ్మని మనోజ్‌ను కోరాడు లక్ష్మీపతి. రెండు రోజులు జరిగిన సెమినార్‌లో దేశ నలుమూలల నుంచి ఎంతోమంది సెమినార్ పత్రాలు సమర్పించారు. సమతుల్యత లేని అభివృద్ధి జరిగిన తీరును, చాలా మంది తమ ప్రాంతాలను విశ్లేషించారు. సెమినార్ లోపల, బయట అనేక చర్చలు... అరుణ్, విజయ్, మనోజ్‌లు ఆ చర్చలను ఆసక్తిగా గమనిస్తూ కొన్ని ప్రశ్నలు వేస్తూ మధ్య మధ్యలో చర్చలో దూరుతున్నారు.

"మీరు ఎన్నైనా చెప్పండి. స్వేచ్ఛ గురించి ఎన్ని చెప్పినా ఈ ప్రపంచంలో డబ్బు లేకపోతే ఏదీ నడవదు. డబ్బు లేకపోతే ఏదీ లేదు. డబ్బుతో కాలాన్ని ఆదా చేయడం ద్వారా కొనుక్కోవచ్చు, స్వేచ్ఛను కొనుక్కోవచ్చు. డబ్బు లేకపోతే స్వేచ్ఛ ఉండీ ప్రయోజనం లేదు. పేదవాళ్లు ఓటు హక్కు పాలకులను ఎన్నుకునే స్వేచ్ఛను సారాకో, ఓటుకు ఇంత అనే రేటుకో అమ్ముకుంటున్నారు. అది వారి దుస్థితి. పేదరికం స్వేచ్ఛను కోల్పోడానికి సిద్ధంగా వుంటుంది. తన స్వేచ్ఛను, హక్కులను పేదలు ఇలా అమ్ముకుంటారు." అన్నాడొక ప్రొఫెసర్.

"మా ఊర్లె ఇట్ల చేయలేదు. యాభైవేలు ఫండ్ తీసుకొని డాంబర్ రోడ్ నుంచి మా ఊరికి అప్రోచ్ రోడ్ మంచిగ వేయించుకున్నం" అన్నాడు అరుణ్ మనోజ్‌తో.

మనోజ్ ఈ పద్ధతి కూడా బాగనే వుందని నవ్వాడు.

"నీ ముచ్చట ఆపు. వాళ్ళు చెప్పేది విందాం" అంటూ విజయ్ విసుక్కున్నాడు.

"ఆ మాటకు వస్తే.. మేం మాత్రం స్వేచ్ఛగా వున్నమా? మన స్వేచ్ఛను, హక్కులను జీతాల కోసం, ఉద్యోగం కోసం ప్రభుత్వానికి అమ్ముకోవడం లేదా? ప్రభుత్వోద్యోగంలో మాకున్న స్వేచ్ఛ ఏ పాటిది? డబ్బు కోసమే మేం స్వేచ్ఛను ప్రభుత్వానికి తాకట్టు పెట్టుకున్నం..." అంటూ మరో ప్రొఫెసర్ ఆయనతో ఏకీభవించాడు.

"మనకు విద్య లేకపోతే ఈ పొజిషన్‌లు ఎక్కడివి? ఈ సెమినార్‌లు ఎక్కడివి? మన తల్లిదండ్రులు ఏమైనా సంపాదించిన్రా? పొలాలు వున్నాయా? బంగారం వుందా? ఏదో ఇంత పని చేసుకుని బతికిండ్రు. ఆ కాలంలో ఎవరు సంపాదించిన్రు? ఆ కాలంలో పైసా పుట్టువడి ఎక్కడిదిరా అని మా నాయన అంటుండేటోడు. నిజమే కదా!

ఆ కాలంలో పైసలు పుట్టువడి లేక ధాన్యం ఇచ్చి అవీఇవీ కొనుక్కునే వారు. ఇప్పటికీ గిరిజనులు ఇలాగే బతుకుతున్నారు. అందువల్ల డబ్బు అనేది ఇటీవలి ముచ్చట. మారకం కోసం డబ్బు అవసరం పడింది. శ్రమ శక్తి విలువల సమాన మార్పిడికి వస్తుమార్పిడి స్థానంలో గవ్వలు, రాళ్లు, బంగారం, వెండి, ముత్యాలు, వజ్రాలు, కాలక్రమంలో నాణాలు వచ్చాయి. అంతేగానీ మొదట్నుంచి డబ్బు ప్రాధాన్యత ఎక్కడిది? విద్యతోనే స్వేచ్ఛ విలువ తెలుస్తుంది. తెలివితోనే అధికారం, డబ్బు సంపాదిస్తరు." గుంపులో ఎవరో ముచ్చటిస్తున్నారు.

మనోజ్, అరుణ్, విజయ్‌లతోపాటు ఎందరో విద్యార్థులు గుంపులు గుంపులుగా వారి ముచ్చట్లు వింటున్నారు.

"ఆ కాలంలో రాజ్యం వీరభోజ్యం. ఈ కాలంలో కూడా ఆధిపత్యం వున్న వాడిదే రాజ్యం. వనరుల మీద ఎవరికి ఆధిపత్యం వుంటుందో వాళ్లే అధికారంలో వుంటరు. అధికారంలోకి వస్తరు. రామాయణం, మహాభారతం చెప్పేది ఇదే కదా! శ్రీకృష్ణుడు స్పష్టంగా భగవద్గీతలో ఇదే కదా చెప్పింది. బంధువులు, మిత్రులు అందరూ అధికారం తర్వాతే ఛస్తే వీర స్వర్గం, బతికితే రాజ్యం అన్నాడు."

"మంత్రులు కాకముందు ఏం లేనోళ్లు మంత్రి అయ్యాక కోట్లు సంపాదించి బెంగళూరులో ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఎక్కడో హర్యానాలో స్థలాలు కొనేస్తున్నారు. మధ్య ప్రదేశ్‌లో ఇండస్ట్రీస్ పెట్టుకుంటున్నారు. అందువల్ల అధికారంలో వున్నవాడే అన్నీ సంపాదిస్తాడు. వేమన ఏమన్నాడు? కులం గలవాడు, విద్య గలవాడు, డబ్బు గలవాని బానిస కొడుకులు అని అన్నాడు. డబ్బు ముందు కులం గానీ, విద్య గానీ ఎందుకు పనికి రావు అని అనలేదా?" అంటూ ఎవరో వాదిస్తున్నారు.

భోజనానికి గెస్ట్‌హౌస్‌కు నడుస్తూ కూడా గుంపులు గుంపులుగా మాట్లాడుకుంటూనే ఉన్నారు.

"...మీరన్నది ఒక దశ దాకా కరెక్టే గానీ పూర్తి స్థాయిలో కరెక్ట్ కాదు. ఉదాహరణకు మనం ఫస్ట్ జనరేషన్ మిడిల్ క్లాస్‌గా ఎదగడానికి విద్య పనికి వచ్చింది. ఇంతకుమించి ఎదగడానికి ఈ విద్య చాలదు. విద్యావంతులు మేధావులు ఎప్పుడూ ఎంప్లాయీస్‌గానే, ఉద్యోగులుగానే వుండిపోతరు. ఎంప్లాయర్‌గా, పారిశ్రామిక వేత్తగా, కాంట్రాక్టర్‌గా ఎదగడం గానీ, రాజకీయ నాయకుడుగా అధికారంలోకి రావడం గానీ, ఉన్నత వర్గాలు, పాలక వర్గాలు, సంపన్న వర్గాలు అని పిలిచే వర్గంలోకి చేరడానికి ఈ విద్య చాలదు. కేవలం విద్య ద్వారా అలా ఎదగడం సాధ్యం కాదు. దానికి తల్లిదండ్రులు సంపాదిం చిన డబ్బు, ఆస్తి, అంతస్తులు పెట్టుబడిగానైనా తోడు కావాలి. రాజకీయ అధికారమైనా, ప్రభుత్వ అధికారిగా అధికారమైనా తోడు కావాలి. అప్పుడే సంపన్నులుగా ఎదగడం జరుగుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రకృతి మీద, ఖనిజాల మీద, గనుల మీద, ఉత్పత్తుల మీద, మార్కెటింగ్ మీద, మానవ వనరుల మీద, ప్రకృతి సహజమైన వనరుల మీద, భూమి మీద, పెట్టుబడి మీద ఆధిపత్యం ఎవరికి వుంటుందో, ఎవరు సాధిస్తరో వారే పారిశ్రామిక వేత్తలుగా, కాంట్రాక్టర్లుగా, రాజకీయ నాయకులుగా ఎదిగి పాలక వర్గాలుగా ఇంకా ఎదుగుతరు. సంపాదిస్తరు. కాదంటావా?"

"వనరుల మీద ఆధిపత్యం ఉంటే చాలదు. మన తెలంగాణలో అన్ని రంగాల మీద ఆధిపత్యం ఉన్న సామాజిక వర్గాలవాళ్లు ప్రపంచంలో ఉన్న వాళ్లతో పోటీపడి ఎదిగిన్రా? కొన్ని కులాలవాళ్ల ఆధిపత్యం, అణచివేత వల్ల మన ప్రాంత అభివృద్ధి కూడా ఆగిపోయింది. అభివృద్ధి జరగడానికి, ఉపాధి అవకాశాలు పెరగడానికి నూతన ఉత్పత్తి విధానాలు, మార్కెటింగ్ నైపుణ్యాలు, నూతన ఆవిష్కరణలు, నూతన అవసరాలు, మేనేజ్‌మెంట్ స్కిల్స్‌తో పాటు అన్నిటిని సమన్వయించుకుంటూ ప్రపంచ పోకడలను గమనిస్తూ పోటీపడి ఎదిగితే అభివృద్ధి సాధ్యపడుతుంది. ఈ చొరవ, నైపుణ్యం, లక్ష్యాలు లేని వనరుల మీద ఆధిపత్యం సమాజాన్ని భూస్వామ్య వ్యవస్థలో అలాగే వెనుకబడిన సమాజంగా ఉంచుతుంది. మన దగ్గర అదే జరిగింది. జరుగు తున్నది. ఇతరులను అనడం ఎందుకు? మనమే పారిశ్రామికంగా ఎదగ గలిగితే ఎవరు అడ్డుకుంటరు? ఇక్కడ కాకపోతే ఇంకో రాష్ట్రంలో ఎదుగుతరు" అంటూ భోంచేస్తూనే చర్చిస్తున్నారు.

భోజనాలు పెళ్ళి భోజనాల్లా రకరకాల రుచులు. అక్కడినుండి ఇక్కడికి, ఇక్కడినుండి అక్కడికి ప్లేట్లు చేతిలో పట్టుకొని తిరుగుతున్నారు... ముచ్చట్ల కోసం కొంత, ఏది ఎక్కడుందో చూసుకొని వడ్డించుకోవడంకోసం కొంత. అరుణ్ షర్ట్‌కు ఎవరో ప్లేటు అంటించారు. షర్ట్ వెనుక మరకలు. విజయ్ అది చూసి నవ్వాడు. ఇవాళ పొద్దున్నే ఇస్త్రీ చేసి వేసుకున్న. నాశనమైపోయె. అంటు గులిగిండు అరుణ్.

"సారీ బ్రదర్!" అంటూ ప్రొఫెసర్ సారీ చెప్పడంతో సారీ సర్. మిమ్మల్ని కాదు. అంటూ అరుణ్ ప్రొఫెసర్‌కేసి చూసి నవ్వాడు. మళ్ళీ చర్చలవైపు దృష్టి సారించారు.

"నువ్వన్నది నిజమే. అయితే పుట్టినప్పుడు ఎవరం ఏదీ వెంట తేలేదు. చచ్చిపోయేటప్పుడు ఏదీ మన వెంట రాదు. అనే తత్త్వం మన తెలంగాణ ప్రజల్లో జీర్ణించుకుపోయింది. అందువల్ల ఎంత తక్కువలోనైనా అడ్జెస్ట్ అవుతూ బతుకుతున్నరు. ఇదంతా బౌద్ధం, వీరశైవం తత్వాలు మన బతుకుల్లో తెచ్చిన స్వభావం. ఈ స్వభావం లేకపోతే ఎప్పుడో తిరుగుబాటు చేసేవాళ్లు. తమ కర్మ అనుకుంటూ ఉండేవాళ్లు కాదు" అన్నాడు ప్రొఫెసర్.

"ఈ ప్రొఫెసర్ ఫిలాసఫీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్" అంటూ మనోజ్‌కు గుర్తు చేశాడు అరుణ్.

"అందులో తప్పేముంది? అలెగ్జాండర్ ఏమన్నడు? తాను చనిపోయిన తర్వాత ఖననం చేసేటప్పుడు రెండు చేతులు వెల్లకిలా పెట్టి ఖననం చేయమన్నడు. అంటే ఈ విశ్వాన్ని జయించినప్పటికీ నేనేమీ తీసుకుపోలేదు... ఉట్టి చేతులతోనే పోతము అని ప్రపంచానికి తెలియాలని అన్నడు. అందువల్ల ఈ డబ్బును కూడబెట్టడం బాగా సంపాదించడం అనే దాని పట్ల నాకు ఎలర్జీ." మరో ప్రొఫెసర్..

"ఈ ప్రొఫెసర్ హిస్టరీ ప్రొఫెసర్ ఉన్నట్టున్నడు" అంటూ నవ్వాడు అరుణ్.

భోజనాల తరువాత మళ్లీ అరుణ్, విజయ్, మనోజ్‌లు సెమినార్‌కు బయలుదేరారు. భోజనాలయ్యాక సెమినార్ హాల్‌లో పలుచబడ్డారు. బయట చర్చలు ఎక్కువయ్యాయి.

మనోజ్ తన రీసెర్చి సబ్జెక్టు ఇదే కావడంతో ఆ చర్చలను ఆసక్తిగా గమనిస్తున్నాడు. నోట్సు రాసుకుంటున్నాడు. తనకు అవసరమైన సమాచారం కోసం ప్రశ్నిస్తున్నాడు. అరుణ్ కూడ అడిగి కొత్త విషయాలు తెలుసు కుంటున్నాడు. ఎకనమిక్స్ ప్రొఫెసర్ సూర్యప్రకాశ్ వాళ్ళ చర్చలో దూరి ఖండిస్తూ వాదనకు దిగాడు.

జి జి జి

"ఇప్పుడవన్నీ ఎందుకు? మన సైకాలజీయే మనల్ని ఎదగకుండా చేస్తోంది. 'పేదరికం సైకాలజీ' మనకు హాంగోవర్‌గా కొనసాగుతోంది. పేదలుగా మనం పుట్టి పెరిగినం. ఈ పేదరికం, పేదలు అనే సైకిల్ నుండి మనం మధ్య తరగతిగా ఎదిగినా దాన్నుంచి బైట పడలేకపోయినం. మనకు ఎంట్రప్రెన్యూర్‌షిప్ సైకాలజీ అబ్బలేదు. ఎంప్లాయర్ సైకాలజీ రాలేదు. మార్కెటింగ్ టెక్నాలజీ, మేనేజ్‌మెంట్ స్కిల్స్, ఆధునిక ఉత్పత్తి నైపుణ్యాలు, లక్ష్యాలు తాలూకు సైకాలజీ అబ్బలేదు. దానివల్ల మనం ఎంత కోల్పోయినమో తెలుసా?" ప్రొఫెసర్ లక్ష్మీపతి వాదించాడు.

అలా అనేక విషయాలు పక్క చర్చల్లో సెమినార్ చర్చల్లో దొర్లుకు పోయాయి.

"నిజమే! ఈ సైకాలజీ ఎంత చెడ్డదంటే, దేశదేశాల్లో లాటరీలో కోట్లు వచ్చినవాళ్లు ఐదేళ్ళ తర్వాత మళ్ళీ ఎప్పటిలాగే అయిపోయిన్రట. వృథా ఖర్చులు చేసిన్రట. ఇదొక పెద్ద పరిశోధనలో తేలింది. ఆ పరిశోధనలో సంపన్నులు అనేది డబ్బుకు సంబంధించింది కాదని, అది ఒక వ్యక్తిత్వానికి, ఆలోచనా విధానానికి, లక్ష్యానికి సంబంధించిందని చెప్పిన్రు. పేదరికం సైకాలజీనుండి మారకపోతే ఎంత సంపాదించినా మళ్ళా మొదటికే వస్తరని వాళ్ళ రీసెర్చ్‌లో తేలిందట. అందువల్ల ఎన్ని ఉన్నా, సంపన్నులుగా ఎదగాలనే ఆలోచన, వ్యక్తిత్వం, స్వభావం అంతఃచ్ఛేతనలో స్థిరపడినపుడే ఎదగడం సాధ్యపడుతది" అంటూ అంగీకరించాడు ప్రొఫెసర్ సూర్యప్రకాశ్.

ఆ పక్కనే ముగ్గురు నలుగురు కలిసి ఏవో ముచ్చటిస్తున్నారు.

"ఈ కాలంలో పాత సంప్రదాయక వ్యాపారాలు, మాన్యుఫాక్చరింగ్‌లో అలాగే ఉంటే ఎదగడం కష్టం. నూతన ఉత్పత్తులు, నూతన మార్కెటింగ్ విధానాలు, నూతన సేవలు, ఎప్పటికప్పుడు ప్రజలకు ఆయా ఉత్పత్తులను అవసరాలుగా అలవాటు చేయడం, నూతన సంస్కృతిని, జీవన విధానాన్ని ఆదర్శీకరించడం అవసరం. ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అంటే అన్ని రంగాల్లో ఇన్నోవేటివ్‌గా ఆలోచిస్తూ వేగంగా అభివృద్ధి చెందడం. కుల వృత్తుల ఉత్పత్తులు, సేవలు సమాజాన్ని ముందుకు నడపలేవు. ఆధునిక ఉత్పత్తి విధానాలు, మార్కెటింగ్ విధానాలు ఆధునిక జీవన విధానాన్ని అనివార్యం చేస్తాయి. అందువల్ల కులవృత్తులు నశించక తప్పదు. కులవృత్తి రహిత సమాజం ఏర్పడాలి. అందుకు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌తో కొత్త వృత్తులతో ఆధునికంగా ఎదిగినప్పుడే సాధ్యం. మనకు అందుకు ఎన్నో వనరులు ఉన్నాయి. ఎదిగే లక్ష్యం, ఎదిగించే నాయకత్వ సామర్థ్యం అవసరం."

"వనరులు ఎన్ని ఉన్నా స్థానికులు వాటిని ఉపయోగించి ఎదగకపోతే ఇతర ప్రాంతాల నుండి వచ్చి పారిశ్రామికవేత్తలుగా, పెట్టుబడిదారులుగా స్థిరపడిపోతరు. ఆ తర్వాత మేల్కొన్న స్థానికులకు అవకాశాలు లభించవు. తద్వారా అది వలస ప్రాంతంగా మారిపోతుంటుంది. ముందు ఎదిగిన వారి అదనపు మిగులును, పొదుపును సంపదగా, పెట్టుబడిగా మార్చి అంతర్గత వలసగా పొరుగు ప్రాంతాలకు విస్తరించడం వల్ల సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక రంగాల్లో సమతుల్యత ఎలా దెబ్బతింటుందో చాలా మంది పేర్కొన్నరు. దేశంలో స్వాతంత్ర్యానంతరం సాగుతున్న అనేక రకాల ఉద్యమాలకు ఈ అసమాన అభివృద్ధే కారణం. అదే అనేక రూపాల్లో ముందుకు వస్తున్నది" అని సెమినార్‌ను ముగిస్తూ సెమినార్ సారాంశాన్ని వివరించాడు ప్రొఫెసర్ లక్ష్మీపతి.

"స్వాతంత్ర్యం వచ్చిందంటే అందరికీ స్వేచ్ఛ వచ్చినట్టు కాదు. స్వాతంత్ర్యం వేరు... స్వేచ్ఛ వేరు... అందరికోసం వచ్చిన స్వాతంత్ర్యంలో కొందరికే స్వేచ్ఛ వచ్చింది. వాళ్లే అన్ని రంగాల్లో ఎదుగుతున్నారు. కొన్ని సామాజిక వర్గాలే, కొన్ని ప్రాంతాలే ఎదుగుతున్నయి."

ఓయూ వైస్ ఛాన్సలర్‌తో పాటు మరో ఉత్తరాది వైస్ ఛాన్సలర్ ముఖ్య అతిథులుగా ముగింపు సమావేశం చక్కగా ముగిసింది. కడలిలోని నిశ్శబ్దంలా మనోజ్ మనస్సులో ఏవో అలలు... అలా వందలాది మంది విద్యార్థుల్లో కొత్త ఆలోచనలు...

పాశం యాదగిరి, తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ తరఫున నాట్యకళ ప్రభాకర్, ప్రొఫెసర్ హరనాథ్, ప్రొఫెసర్ కేశవరావు జాదవ్, జహంగీర్ మొదలైన వాళ్లు చిన్న చిన్న ఇష్టాగోష్టులు నిర్వహిస్తున్నారు. వీలైన వాటికి ప్రొఫెసర్ లక్ష్మీపతి, ప్రొఫెసర్ జయశంకర్‌తో పాటు హాజరవుతున్నారు.

ఆ తర్వాత కొద్ది నెలలకే "స్వాతంత్ర్యానంతరం ప్రాంతీయ అసమానతలు'' మరో జాతీయ సెమినార్ జరిగింది.

ప్రొఫెసర్ లక్ష్మీపతి "నీ సబ్జెక్టు కూడా ఇదే కదా! ఒక సెమినార్ పేపర్ సబ్మిట్ చెయ్యి బాగుంటుంది. మనదేశంలో రాజకీయాధికారంతోనే పెట్టుబడిదార్లు, పారిశ్రామికవేత్తలు ఎదిగిన్రు, ఎదుగుతున్నరు. యూరప్, అమెరికా దేశాల్లో నూతన సముద్ర మార్గాలతో, నూతన ఆవిష్కరణలతో, పారిశ్రామిక అభివృద్ధితో రాజకీయ వ్యవస్థ ప్రజాస్వామ్య వ్యవస్థగా ఎదుగుతూ వచ్చింది. మనదగ్గర ఇట్లా జరగలేదని, డి.డి. కోశాంబిలాంటి వాళ్లు చాలా వివరంగా రాసిన్రు. వీటన్నిటిని నీ సెమినార్ పేపర్లో చర్చించు" అన్నారు.

అనేక విషయాలు అధ్యయనం చేసి "స్వాతంత్ర్యానంతరం తెలంగాణ సమాజం–ప్రాంతీయ అసమ అభివృద్ధి"పై మనోజ్ సెమినార్ పేపర్ సమర్పించాడు. చాలా మంది ప్రశంసించడంతో మనోజ్‌కు మరింత ఉత్సాహం...

ఆ సెమినార్ తర్వాత ప్రొఫెసర్ లక్ష్మీపతి, ప్రొఫెసర్ సత్యనారాయణ మనోజ్, అరుణ్, విజయ్‌ల వెంటపెట్టుకొని ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు వెళ్లారు. పది, పదిహేను మంది ఎమ్మెల్యేలను, ఒకరిద్దరు మంత్రులను కలిశారు. ఇటీవల జరిగిన జాతీయ సెమినార్‌ల గురించి ముచ్చటించుకున్నారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై వివరించి శాసనసభ్యులుగా, మంత్రులుగా ప్రభుత్వాన్ని నిలదీయడానికి ముందుకు రావాలని కోరారు.

అక్కడే కాంట్రాక్టర్ భాస్కర్ అంకుల్‌తో పాటు విజయేందర్ ఎదురవడంతో మనోజ్ సందిగ్ధంలో పడిపోయాడు. మళ్లీ జయ గుర్తుకొచ్చి తల వంచుకున్నాడు. వాళ్లే పలకరించడంతో మనోజ్ పని సులువైపోయింది. అందరూ కలిసి సెమినార్ విశేషాలు చర్చించుకున్నారు. భాస్కర్ సెమినార్ చర్చల పట్ల ఎంతో ఆసక్తి కనబర్చాడు. ప్రత్యేక తెలంగాణ గురించి అందరూ ఆలోచించాల్సిందేనని ఒక అభిప్రాయానికి వచ్చారు.

'ఎవరి పదవుల మీద వారికి ఆశ. స్వార్థం. గెలిచే దాకా అన్నీ మాట్లాడు తరు. గెలిచిన తర్వాత పదవులు, స్వార్థాలు. అన్నీ మీది మాటలే. ఒక్కరూ ముందుకు రారు. అందుకే తెలంగాణ ఇలా వెనుకబడిపోతున్నది. మనవాళ్లు తలుచుకుంటే 1969 జై తెలంగాణ ఉద్యమం తర్వాత మళ్లీ ఉద్యమించ లేకపోయే వాళ్లా..? అంతా మోసం.. వెన్నెముక లేని నాయకులు. తన కడుపు నిండితే చాలు అనుకునే బాపతు...' ప్రొఫెసర్ సత్యనారాయణ మనస్సులో రగులుతోంది.



# యాదాద్రి జిల్లాలో పర్యటించిన తమిళనాడు ఐఏఎస్ అధికారుల బృందం



యాదాద్రి భువనగిరి, జూన్ 10:జిల్లాలోని యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఐఏఎస్ అధికారులు ఆ రాష్ట్ర ఆర్థిక శాఖ అదనపు సెక్రటరీ తిరు ప్రశాంత్ ఎం.వాడ్నేరే, ఆర్థిక శాఖ డిప్యూటీ సెక్రటరీ తిరు ప్రతీక్ తయల్, ట్రెజరీ, అకౌంట్స్ విభాగం అదనపు డైరెక్టర్ నిరూపరాక్ సందర్శించారు.

ఈ సందర్భంగా తెలంగాణ గ్రామపంచాయతీ పరిధిలో ఉపయోగించే ఈఎఫ్ఎమ్ఎస్( ఇంటిగ్రేటెడ్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ సిస్టం) పోర్టల్ వినియోగం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ పోర్టల్ ద్వారా తెలంగాణ గ్రామ పంచాయతీలో నిధులను ఎలా ఉపయోగించుకుంటున్నారనే అనే విషయాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ ఉపయోగించే ఐఎఫ్ఎంఎస్ పోర్టల్‌ను తమిళనాడులో సైతం అందుబాటులోకి తీసుకుకొస్తామని వారు తెలిపారు.

# యూపీఎస్సీ కార్యాలయంలో అగ్నిప్రమాదం

న్యూఢిల్లీ, జూన్ 10: ఢిల్లీలోని షాజహాన్ రోడ్‌లో ఉన్న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) కార్యాలయంలో అగ్నిప్రమాదం సంభవించింది. శుక్రవారం మధ్యాహ్నం 3:10 గంటల సమయంలో కార్యాలయంలోని నాలుగో అంతస్తులో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన యూపీఎస్సీ సిబ్బంది అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న ఐదు ఫైరింజన్లు మంటలను అదుపు చేశాయి. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. అయితే ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు.

# బకెట్ నీటి కోసం బావి చుట్టు జనమే..

హైదరాబాద్, జూన్ 10:నీటి కష్టాలతో మహారాష్ట్ర ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. బకెట్ నీటి కోసం మైళ్ల దూరం ప్రయాణిస్తున్నారు. మండు టెండలో దాహం తీర్చుకునేందుకు మహిళలు చెమటోడ్చు తున్నారు. అమరావతి జిల్లాలోని మేల్‌ఘాట్ పర్వత ప్రాంతాల్లో పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. అక్కడ ఉన్న గిరిజన ప్రజలు నీళ్ల కోసం ప్రాణాలకే తెగిస్తున్నారు. ఖాదియాల్ గ్రామంలో ఉన్న రెండు బావిల వద్ద మాత్రమే నీరు దొరుకుతోంది. దీంతో స్థానికులు చెప్పలేని కష్టాలు అనుభవిస్తున్నారు. గ్రామంలో ఉన్న బావిల్లో నీటి తోడేందుకు జనం ఎగబడుతున్నారు. ట్యాంకర్ల ద్వారా వచ్చిన నీటిని ముందుగా బావిలోకి వదులుతున్నారు. ఆ తర్వాత ఆ నీటిని అక్కడి జనం బకెట్లు, బిందెలతో తోడుకుంటున్నారు. చాలా హృదయవిదారకర రీతిలో మేల్‌ఘాట్ ప్రజలు జీవిస్తున్నారు. బావి నుంచి తోడిన నీళ్లు మురికి మురికిగా ఉంటున్నాయని, అవి తాగడం వల్ల ప్రజలు ఆరోగ్య సమస్యలకు గురవుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

# మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలి : మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, జూన్ 10: మున్సిపల్ కౌన్సిలర్లు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

ముందుగా మంత్రి హౌసింగ్ బోర్డ్ కాలనీలో రూ. 30 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాటాడుతూ.. కౌన్సిలర్లు ప్రజలమధ్య ఉన్నప్పుడే వారి సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ముఖ్యంగా ప్రతిరోజు వార్డుల్లో పర్యటించి తాగునీరు, పారిశుద్ధ్యం, వంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు.



ప్రజలు కూడా స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు కౌన్సిలర్ల దృష్టికి తీసుకురావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని వారందరికి దశలవారీగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తుందని, ఒకవేళ ఎవరికైనా సొంత స్థలం ఉంటే ఇల్లు కట్టుకునేందుకు సహకారం ఇస్తామని తెలిపారు. కొత్త పెన్షన్లు కూడా త్వరలోనే మంజూరు చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, మున్సిపల్ చైర్మన్ కె సి నరసింహులు, డీసీసీబీ ఉపాధ్యక్షుడు కోరమోని వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ తాటి గణేష్, కౌన్సిలర్లు యాదమ్మ, వనజ , మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## విజయవంతంగా బడిబాట కార్యక్రమం



పెద్దవంగర ,జూన్ 10: పెద్దవంగర మండల విద్యావనరుల కేంద్రంలో MPDO వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన బడిబాట సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఎంపీడీఓ మాట్లాడుతూ ,ఈ నెల 03 వ తేదీ నుండి ప్రారంభమైన బడిబాట కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడుతుందని తెలిపారు .ప్రభుత్వ పాఠశాలల యొక్క ప్రాముఖ్యతను ,ప్రభుత్వం విద్యార్థులకు కల్పించే సౌకర్యాలను ,సమాజంలోకి తీసుకెళ్లడం ద్వారా తల్లితండ్రుల కు అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థుల నమోదును పెంచవచ్చు అని సూచించారు , పాఠశాల యొక్క ఆవాసప్రాంతంలో, ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే పిల్లల వివరాలు సేకరించి వారిని ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విధంగా చూడాలన్నారు. తదుపరి ప్రధానోపాధ్యాయులతో మాట్లాడి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీ ఓ ,యాకయ్య , మండల ప్రతేకాధికారి సయ్యద్ ఖుర్శిద్ , నోడల్ ఊఓ అల్లం దాసు భిక్షపతి , ప్రధానోపాధ్యాయులు వెంకన్న , ఏ విజయ్ కుమార్ , సి .ఆర్ .పి లు , నిరంజన్ ,సంతోష్, రంగన్న, రమాదేవిలు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఒకరు మృతి, మరొకరికి తీవ్రగాయాలు

ములుగు, జూన్ 10: జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బైక్‌ను గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో ఓ వ్యక్తి మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన తాడ్వాయి- పస్రా మధ్య శుక్రవారం చోటు చేసుకుంది.

ఈ ప్రమాదంలో పస్రాకు చెందిన గగ్గోజు రామాచారి మృతి చెందగా..సతీష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా ఏటూరునాగారం దవాఖానకు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## 70 ఏండ్లలో జరగని అభివృద్ధి.. 7 ఏండ్ల కేసీఆర్ పాలనతోనే సాధ్యమైంది .. మంత్రి ఎర్రబెల్లి



వరంగల్, జూన్ 10(నేటినిజం ప్రతినిధి): :70 ఏండ్లలో జరగని అభివృద్ధి..7 ఏండ్ల కేసీఆర్ పాలనతోనే సాధ్యమైందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో పల్లెప్రగతి కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే అరూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు. పర్వతగిరిలో రూ.10 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ పాఠశాల భవనం, రైతు వేదిక, అంతర్గత సీసీ రోడ్లను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే అరూరి రమేష్, కలెక్టర్ గోపి ప్రారంభించారు. అలాగే పర్వతగిరి గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యులకు 12 కోట్ల రుణాల చెక్కులను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే అరూరి రమేష్ అందజేశారు.

ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ? పల్లె ప్రగతితో తెలంగాణా పల్లెల రూపురేఖలు మారుతున్నాయన్నారు. తెలంగాణ గ్రామాలకు జాతీయ అవార్డులు రావడమే ప్రభుత్వ పాలనకు నిదర్శనమన్నారు. మన ఊరు మన బడితో సర్కారు బడులను బలోపేతం చేస్తున్నామన్నారు. రైతు బంధు, రైతు భీమా, కాళేశ్వరం ప్రాజెక్టు, 24 గంటల కరెంట్ తో వ్యవసాయం పండగలా మారిందన్నారు. మరికొద్దిరోజుల్లోనే కొత్త పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ? తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలవుతున్నాయా ? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వ పాలనపై చౌకబారు విమర్శలు చేసే ప్రతిపక్ష పార్టీ నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, డ్వాక్రా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కేసీఆర్ నగర్‌లో బస్తీ దవాఖానను ప్రారంభించిన మంత్రి హరీశ్ రావు



సిద్దిపేట, జూన్ 10(నేటినిజం ప్రతినిధి): : ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది అని అనటానికి నిదర్శనం బస్తీ దవాఖానలని వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు గారు అన్నారు. సిద్దిపేట లోని డబుల్ బెడ్‌రూం కేసీఆర్ నగర్‌లో బస్తీ దవాఖాన నూతన భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్బంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణ లో భాగంగా పట్టణాల్లో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

అందులో భాగంగా సిద్దిపేట లోని డబుల్ బెడ్‌రూం కేసీఆర్ నగర్‌లో గతంలో తాత్కాలిక భవనంలో బస్తీ దవాఖాన సేవలు అందుబాటులో ఉండేవి. రూ.18 లక్షలతో ఇటీవలే పక్కా భవనం నిర్మాణం చేపట్టామన్నారు. దీంతో ఇక్కడి పేద ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత అందుబాటులోకి రానున్నాయని మంత్రి స్పష్టం చేశారు.బస్తీ దవాఖానాల్లో అవుట్‌పేషెంట్‌సేవలు అందించడం పాటు బీపీ, షుగర్‌తో సహా 57 రకాల వైద్య పరీక్షలను చేస్తారు. సుమారు 150 రకాల మందులను ఉచితంగా అందిస్తారని ఆయన పేర్కొన్నారు. స్వల్పంగా అనారోగ్యం బారిన పడిన వారికి తక్షణ వైద్య చికిత్స అందించడంతో పాటు టీకాలు, కుటుంబ నియంత్రణ, వైద్య పరమైన కౌన్సిలింగ్ ఇస్తారన్నారు.

ప్రభుత్వ వైద్య సేవల పై ప్రజల్లో అవగాహన కల్పించాలి..

ప్రభుత్వ దవాఖాన వైద్య సేవల పై ప్రజల్లో అవగాహన కలిపించాలని, నార్మల్ డెలివరీలు జరిగేలా చూడాలని ఆశ, ఏఎన్ఎంలకు మంత్రి సూచించారు. ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్స్‌కు వెళ్లకుండా ప్రభుత్వ దవాఖానలోనే వైద్య సేవలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. అనంతరం పీహెచ్‌సీల వారీగా గత నెలలో డెలివరీల పై ఆరా తీశారు.

## టిఎస్ టెట్ పరీక్షకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు.....!

### సంగారెడ్డి డిపో మేనేజర్ ఈవీ సత్యనారాయణ.

-సంగారెడ్డి, జూన్ 10(నేటి నిజం ప్రతినిధి) ఈ నెల 12న (ఆదివారం) నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) కు అభ్యర్థులు జిల్లాలోని పరీక్ష కేంద్రాలకు నిర్ణీత సమయంలోగా చేరే విధంగా రెగ్యులర్ బస్సులతో పాటు అదనపు బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు సంగారెడ్డి జిల్లా బస్ డిపో మేనేజర్ ఈవీ సత్యనారాయణ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

సంగారెడ్డి జిల్లాలోని సంగారెడ్డి, కంది, కొండాపూర్ ,సదాశివపేట పటాన్చెరు, అమీన్పూర్, రామచంద్రాపురం, ఆందోల్ మరియు జహీరాబాద్ లో గల పరీక్ష కేంద్రాలకు వివిధ ప్రాంతాల నుండి అభ్యర్థులు హాజరయ్యే విధంగా అదనపు బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ నెల 12న (ఆదివారం)సంగారెడ్డి, పటాన్చెరు ,సదాశివపేట జహీరాబాద్ ,జోగిపేట మరియు నారాయణఖేడ్ బస్ స్టేషన్ల నుండి రెగ్యులర్ బస్సులతో పాటు అదనపు బస్సులు సిద్ధంగా ఉంచుతున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష ముగిసిన తర్వాత అభ్యర్థులు తిరిగి వెళ్లేందుకు కూడా ఆర్టీసీ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

పటాన్ చెరు, లింగంపల్లి కి ఉదయం 5 గంటల నుండి, అందోల్ కు ఉదయం 5:30 గంటల నుండి, జహీరాబాద్ కు ఉదయం 6 గంటల నుండి బస్సులు బయలుదేరు తాయని ఆయన పేర్కొన్నారు.

సమాచారం కొరకు సంబంధిత బస్ స్టేషన్లలో శనివారం నుండి హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వివరాలకు ఈ దిగువ చూపిన ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

సంగారెడ్డి స్టేషన్ మేనేజర్ ఫోన్ -నెం. 8500376267

డిపో మేనేజర్:. 9959226267

నారాయణఖేడ్ డిపో మేనేజర్:- 9959223170

జహీరాబాద్ డిపో మేనేజర్:-9959226269

## జూన్ మాసంలో రేషన్ పై ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున అదనపు బియ్యం పంపిణీ.



-అదనపు కలెక్టర్ వీరారెడ్డి.

సంగారెడ్డి, జూన్ 10 (నేటి నిజం ప్రతినిధి) ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రతి రేషన్ లబ్ధిదారునికి జూన్ మాసంలో ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున అదనపు బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు అదనపు కలెక్టర్ వీరారెడ్డి శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

జూన్, 2022 మాసంలో కొనసాగుతున్న సాధారణ బియ్యం పంపిణీ ఈ నెల 15 తో ముగుస్తుందని, తదుపరి పొడగింపు ఉండదని తెలిపారు.

జూన్ నెలలో లబ్ధిదారునికి ఉచితంగా ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున అదనపు బియ్యాన్ని పంపిణీ చేయాలని సూచించారు.

అదనపు బియ్యం పంపిణీ ఈ నెల 18వ తేదీ నుండి 26 వరపు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రధానమంత్రి కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా అందిస్తున్న ఉచిత బియ్యాన్నిజిల్లాలోని రేషన్ లబ్ధిదారులు నిర్ణీత సమయంలోగా తీసుకోవాలని ఆయన కోరారు.

## బందోబస్త్ విధులు సజావుగా కొనసాగాలి - పోలీస్ కమిషనర్

### - బందోబస్తు విధులు సజావుగా కొనసాగేలా పోలీస్ సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు



ఖమ్మం, జూన్ 10 (నేటి నిజం ప్రతినిధి) : పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేందుకు ఖమ్మం నియోజకవర్గంలో రాష్ట్ర పురపాలక, ఐటీశాఖ మంత్రి కెటీఆర్ పర్యటించనున్న నేపథ్యంలో పోలీస్ బందోబస్తు విధుల కేటాయింపు, పోలీస్ సిబ్బంది యొక్క విధివిధానాలపై అవగాహన కార్యక్రమం భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగింది. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...విధినిర్వహణలో రోల్ క్లారిటీ వుండాలని, సెక్టార్ వారిగా పోలీస్ సిబ్బందికి అప్పగించిన భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.

ప్రధానంగా ప్రజల రి?జువారి కార్యక్రమాలకు ఏలాంటి అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తంగా వుండాలని ఆదేశించారు.ముఖ్యంగా మెడికల్ అత్యవసర సర్వీసులకు, అంబులెన్స్ సర్వీసెస్ కు అటంకాలు లేకుండా పకడ్బంది చర్యలు తీసుకొవాలన్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ శబరిష్, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీ లు సాధన రస్మీ పెరుమాళ్, రామోజీ రమేష్, అంజనేయులు, భస్వారెడ్డి, వెంకటేష్, ప్రసన్న కుమార్, వెంకటస్వామి, రవి, విజయబాబు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి దేవాలయాన్ని సందర్శించిన మాజీ ఎంపీ పొంగులేటి



ఖమ్మం, జూన్ 10 (నేటి నిజం ప్రతినిధి) : తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం నగరంలోని మధురానగర్ లో నూతనంగా నిర్మించిన అష్టలక్ష్మి దేవాలయాన్ని సందర్శించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదాలతో పొంగులేటిని ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీనగర్ కాలనీలో కర్నాటి భాస్కరరావు నూతన గృహప్రవేశ వేడుకకు హాజరైయ్యారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. అగ్రహారం కాలనీలో దోమలపల్లి సైదులు కుమారుని వివాహా వేడుకకు హాజరైయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట తెరాస రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్ దొడ్డా నగేష్, కొప్పెర ఉపేందర్, మైనార్టీ నాయకుడు షేక్ హిమామ్, తోట ప్రసాద్, చింతమళ్ల గురుమూర్తి, యువనేత గోపి, కాంపాటి రమేష్, మొగిలిచర్ల సైదులు, నరసింహారావు, తదితరులు ఉన్నారు.

## సింగరేణి కోసం నష్టపోయినవారిని ఆదుకోవాలి

కరీంనగర్ , జూన్ 10: సింగరేణి భూనిర్వాసిత గ్రామమైన లద్నాపూర్ వాసుల ఆర్ అండ్ ఆర్ సమస్యపై బోర్డ్ మీటింగ్ ఏర్పాటు- చేసి సానుకూల నిర్ణయం తీసుకోవాలని పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, జిల్లాపరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్‌లు సింగరేణి అధికారులను కోరారు. శుక్రవారం డీజీఎంఎస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ భానుప్రసాదరావు, సింగరేణి డైరెక్టర్లు బలరాం నాయక్, చంద్రశేఖర్, సత్యనారాయణలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో లద్నాపూర్ భూనిర్వాసితులతో కలిసి వారు మాట్లాడారు. సంస్థ మనుగడ కోసం తమ సర్వస్వం కోల్పోతున్న భూనిర్వాసితులను అక్కున చేర్చుకోవాల్సిన బాధ్యత సింగరేణి సంస్థపై ఉందని, మానవతా దృక్పథంతో సానుకూలంగా స్పందించాలని కోరారు. గ్రామంలో నిర్వాసితులను రెండుగా విభజించి 721 మందికి ఒక న్యాయం, 283 మందికి ఒక న్యాయం తగదని హితువు పలికారు. సంస్థ మనుగడ నిర్వాసితుల సమస్యల పరిష్కారం రెండు తమకు ముఖ్యమేనని, అధికారులు వ్యక్తిగత భేషాజాలకు పోకుండా సమస్యను సామరస్యంగా పరిష్కరించేలా చొరవ తీసుకొవాలన్నారు. సత్వరమే నిర్ణయానికి రావాలని, నిర్వాసితులకు అన్యాయం జరిగితే తాము ముందుండి పోరాడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆర్జీ-1, 2, 3 జీఎంలు నారాయణ, టీ-వీ రావ్, మనోహర్, నాయకులు జక్కు రాకేష్, పూదరి సత్యనారాయణ గౌడ్, దాసరి రాజలింగు, మేడగోని రాజన్న, బడికల శ్రీనివాస్, కనవేన శ్రీనివాస్, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, బోల్లేపల్లి శంకర్ గౌడ్, వనం రాంచందర్ రావ్, భార్గవ్, నరివెద్ది శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీ చేతగాని పార్టీలు : మంత్రి ఎర్రబెల్లి ఫైర్




మహబూబాబాద్, జూన్ 10(నేటినిజం ప్రతినిధి): :కాంగ్రెస్, బీజేపీలు చేతగాని పార్టీలు. 70 ఎండ్లుగా దేశాన్ని, రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశాయని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఫైర్ అయ్యారు.

ఈ సందర్భంగా గ్రామంలో మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సీఆర్ఆర్ గ్రాంటు కింద రూ.50 లక్షల అంచనా వ్యయంతో గుర్తూరు చెక్ డ్యాం, కోటి రూపాయల అంచనా వ్యయంతో గుర్తూరు బిటి రోడ్డు నుంచి సాధు నాయక్ తండా వరకు రోడ్డుకు, ఎంఆర్ ఆర్ గ్రాంట్ కింద రూ.12 కోట్ల 40 లక్షల అంచనా వ్యయంతో కంతాయపాలెం, మడిపల్లి, ఫతేపురం, సాధు నాయక్ తండా, దుబ్బ తండాలలో రోడ్ల మరమ్మతులకు శంకుస్థాపనలు చేశారు.

అలాగే రూ.4కోట్ల 64 లక్షలతో నాబార్డు గ్రాంట్ తో నిర్మించిన చెక్ డ్యాం, కోటీ 20 లక్షలతో ఉపాధి హామీ రోడ్లు, మురుగు నీటి కాలువలు, రూ.12 లక్షలతో గ్రామ పంచాయతీ భవనానికి అదనపు గదులు, రూ.12 లక్షల తో పల్లె ప్రకృతి వనం, మన ఊరు, మన బడి కింద ప్రాథమిక, ఉన్నత పాఠశాలకు రూ.48 లక్షల 86 వేలతో అదనపు సదుపాయాలకు మంత్రి ప్రారంభోత్సవాలు చేశారు. మండలంలోని వివిధ డ్వాక్రా సంఘాల మహిళలకు రూ.8 కోట్ల 47 లక్షల బ్యాంక్ లింకేజ్ కింద చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఒకప్పుడు స్వ శక్తి తో ఉండే గ్రామాలు కాంగ్రెస్, బీజేపీ పాలనలో ఆగమాగం అయ్యాయన్నారు.గ్రామాలలో పనులు లేక ప్రజలు పట్టణాలకు వలసలు పోయే పరిస్థితి ఉండేది.సీఎం కేసీఆర్ వచ్చాక పల్లెలు పూర్వ వైభవాన్ని సంతరించుకుంటున్నాయన్నారు.పల్లె ప్రగతితో గ్రామాలు సమగ్రంగా అభివృద్ధి చెందుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ బిందు జిల్లా కలెక్టర్ శశాంక్, ఈజీఎస్ డైరెక్టర్ వెంకట నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల ఏరివేతకు సిద్ధం.

అమరావతి, జూన్ 10:అక్రమంగా రేషన్ కార్డులు కలిగిన వారిని గుర్తించేందుకు రంగం సిద్ధమైంది. అర్హతలేని వారు వెంటనే కార్డులను సరెండర్ చేయాలని ఇప్పటికే కేంద్రం స్పష్టం చేసింది. లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరి స్తుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం నుంచి ఇప్పటికే ఆదేశాలు అం దాయి. వీటికి సంబందించిన కొత్త నిబంధనలను సైతం తెరపైకి తెచ్చింది. దీంతో ఉమ్మడి జిల్లాల పరిధిలో ఎంతమందికి కోత పడుతుందోనని కార్డుదారుల్లో టెన్షన్ లేకపోలేదు. కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లాలో సుమారు 12 లక్షలకు పైగా తెల్ల కార్డులున్నాయి. వీటి ద్వార ప్రతినెల 17వేల మెట్రిక్ టన్నుల బియ్యంతో పాటు, ఇతర పప్పు, ఆహార ధాన్యాలను చౌక దుకాణాల ద్వార కార్డు దారులకు పంపిణీ చేస్తున్నారు. అయితే ఉమ్మడి జిల్లాలో ఉన్న గృహాలకన్నా రేషన్ కార్డులు అధికంగా కలిగి ఉండటం ఆందోళన కలిగించే అంశం. దీంతో ఈ విషయంపై ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు దృష్టి సారించాల్సి ఉంటుంది. ఇప్పటికే జిల్లాలో దాదాపు 10వేల మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు రేషన్ కార్డులు కలిగి ఉన్నట్లు గుర్తించడమైంది. ప్రస్తుతం వీరందరి రేషన్ కార్డులు సరెండర్ చేయాలని ఇంతకు ముందే జిల్లా స్థాయి అధికారులు ఆదేశించడం జరిగింది. తాజాగా కేంద్రం తెచ్చిన నిబంధనల మేరకు ప్రభుత్వ ఉద్యోగులతో పాటు మరింత మందిరేషన్ కార్డు అనర్హులను ఏరివేసే అవకాశం లేక పోలేదు. దీంతో కేంద్ర ప్రభుత్వ తాజా నిబంధనల మేరకు జిల్లాలో ఎన్ని ఉంటా యో.. ఊడుతాయ తెలియని పరిస్థితి నెల కొంది.జాతీయ ఆహార భద్రతాచట్టం- 2013 మేరకు అప్పటి ప్రభుత్వాలు రేషన్ కార్డులు జారీ చేశాయి. కంగానా నుంచి దారిద్ర్య రేఖకు దిగువకు ఉండి, రేషన్ కార్డులో ఉన్న ఒక్కో లబ్ధిదారుడికి కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోల బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేసింది. ఈ ఏడాది నవంబర్ వరకు పంపిణీ ప్రక్రియ కొనసాగుతుంది. దీంతో అధికారులను తప్పు?దారి పట్టించి కొంతమంది రేషన్ కార్డుల ద్వార రేషన్‌తో పాటు మరికొన్ని ఉచితాలు పొందుతున్నారని కేంద్రం తెలుసు కుంది. అలాంటి వారు తక్షణం తమ కార్డు లు సరెండర్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అంతేకాదు ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకో వాలని మార్గద ర్శకాలు విడు దల చేసింది. ఒకవేళ అనర్హులు కార్డులను సరెండర్ చేయ కపోతే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించింది.రేషన్ కార్డులు కలిగి ఉండేందుకు కేంద్రం విడుదల చేసిన నిబంధనల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో రూ.15వేల లోపు ఆదాయం ఉన్నవారు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2 లక్షలోపు ఆదా యం ఉన్నవారే కార్డు లకు అర్హులని తాజా నిబంధనల్లో పేర్కొ న్నారు. వీటితో పాటు మాగాణి భూమి 3.5 ఎకరాలోపు ఉన్నవారు, బీడు భూములైతే 7.5 ఎకరాలోపు ఉన్న వారు రేషన్ కార్డులకు అర్హులుగా తేల్చారు. అంతేకాదు గ్రామీణ ప్రాంతాల్లో నెలకు రూ.10వేలలోపు, పట్టణ ప్రాంతాల్లో నెలకు రూ.15వేలు ఆదాయం వచ్చేవారు అర్హులని పేర్కొంది. వంద చదరపు మీటర్ల ఇల్లు, ప్లాట్ ఉన్న వారు, కారు, ట్రాక్టర్, గ్రామాల్లో రూ.1.5 లక్షల కంటే ఎక్కువ ఆదాయం, పట్టణాల్లో రూ.2 లక్షల కంటే ఎక్కువ ఆదాయం, నగరాల్లో రూ.3 లక్షల కంటే ఎక్కువ ఆదాయం ఉంటే కార్డులు సంబంధిత తహశీల్దార్ల కార్యాలయంలో సరెండర్ చేయాల్సి ఉంది. ప్రొఫెషనల్ ట్యాక్స్, ఇన్‌కంట్యాక్స్, సేల్స్ ట్యాక్స్ చెల్లించని వారు మాత్రమే రేషన్ కార్డులు పొందడానికి అర్హులని తాజా నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. డాక్టర్లు, లాయర్లు, చార్టర్ అకౌంటెట్లు రేషన్ కార్డులు పొందడానికి అనర్హులు.

## విద్యుత్ వినియోగాన్ని దుర్వినియోగం చేయొద్దు -టీఎస్ఈఆర్సీ చైర్మన్

ఏరంగారెడ్డి, జూన్ 10: విద్యుత్ వినియోగ సేవల్లో అధికారులు, వినియోగదారులు దుర్వినియోగానికి పాల్పడరాదని తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటర్ కమిషన్-టీఎస్ ఈఆర్సీ) చైర్మన్ తన్నీరు శ్రీరంగారావు పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని శ్రీ దుర్గ గ్రాండ్యూర్లో తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.

ఈ సమావేశానికి హాజరైన చైర్మన్ తన్నీరు శ్రీరంగారావు మాట్లాడుతూ? తెలంగాణ ఏర్పడిన తరువాత విద్యుత్ రంగం మెరుగుపడిందన్నారు. రాష్ట్రంలోని రైతులకు, వ్యాపారులకు, పేద ప్రజలకు కోతల్లేకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తుందన్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.35 వేల కోట్లను వెచ్చిస్తుందన్నారు. వ్యవసాయ రంగానికి రూ.5వేల కోట్లు వెచ్చిస్తుందని వెల్లడించారు. అదేవిధంగా నాయి బ్రాహ్మణులకు, రజకులకు, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచిత విద్యుత్ అందిస్తుందన్నారు. ఫౌల్ట్రీ, చేనేత రంగాలతో పాటు బలహీనవర్గాల కు విద్యుత్ సరఫరా రాయితీ కల్పిస్తుందని గుర్తు చేశారు. రైతులు, లబ్దిదారులు, వినియోగదారులు విద్యుత్ సరఫరాను దుర్వినియోగం చేయరాదని సూచించారు. అంతకుముందు విద్యుత్ నియంత్రణ మండలి ద్వారా వినియోగదారులకు ఉన్న హక్కులతో పాటు బాధ్యతలపై అవగాహన కల్పించారు. అనంతరం నుండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖాముఖిలో చైర్మన్ శ్రీరంగారావు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వినియోగదారుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ వినియోగదారులు సంస్థకు భగవంతునితో సమానమన్నారు. వారి సమస్యలను నిర్దిష్ట సమయానికి పరిష్కరించాలని ఆదేశించారు. మరోవైపు వినియోగారులు సమస్యలను పరిష్కరించకపోతే విద్యుత్ నియంత్రణ మండలి ఫోన్: 040233117127 ? 28లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ నియంత్రణ మండలి సభ్యులు ఎండి మనోహర్ రావు, బండారు కృష్ణయ్య, డైరెక్టర్, ఎన్ఈ, డీఈ, ఏఈ, తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలీలు, ఊరేగింపులకు కంపల్సరీ పర్మిషన్ ఉండాలే.. నిజామాబాద్- సీపీ నాగరాజు

నిజామాబాద్, జూన్ 10:నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ఇతర యూనియన్లు, అనుబంధ సంస్థలు ఎవరైనా సరే తమ పర్మిషన్ లేనిది నిర్వహిస్తే కఠిన చర్యలుంటాయన్నారు. కమిషనరేట్ పరిధిలో ఎక్కడైనా ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్ షోలు నిర్వహిస్తే డివిజనల్ స్థాయి అధికారి అనుమతి తీసుకోవాలని పోలీసు కమిషనర్ కె.ఆర్.నాగరాజు సూచించారు.

ప్రజలకు ఎక్కడా అసౌకర్యం లేదా ఇబ్బంది కలిగించకుండా శాంతిభద్రతలను దృష్టిలో పెట్టుకుని పోలీసు అధికారి అనుమతి తీసుకోవాలన్నారు నిజామాబాద్ సీపీ. కమిషనరేట్ పరిధిలో ఎక్కడైనా ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్డు షోలు మొదలగునవి డివిజనల్ పోలీసు అధికారి అనుమతి లేకుండా నిర్వహించినట్లయితే వారిపై పోలీసు యాక్టు ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకుంటమాని వెల్లడించారు సీపీ నాగరాజు.

## ఖమ్మం నగర కేంద్ర గ్రంథాలయం చైర్మన్‌గా మహమ్మద్ ఆశ్రిఫ్..

ఖమ్మం, జూన్ 10 (నేటి నిజం ప్రతినిధి) :ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నగర కేంద్ర గ్రంథాలయం చైర్మన్ గా మహమ్మద్ ఆశ్రిఫ్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. అదేవిధంగా కంచర్ల దయాకర్, గొల్లపూడి రామ్ ప్రసాద్, మేకల సుగుణరావు, రంగరాజు ఊర్మిళను ప్రభుత్వం సభ్యులుగా నియమించింది. ఈ మేరకు అధికారికంగా ప్రకటించింది. నూతన గ్రంథాలయం కమిటీ ఏర్పడిన సందర్బంగా వారికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. గ్రంథాలయం అభివృద్ధికి కృషి చేసి యువత బంగారు భవితకు తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు.

# ఓకినవా స్పోర్ట్స్ కరాటే ఆధ్వర్యంలో కరాటే మాస్టర్ మన్నాన్‌కు సన్మానం

## -ప్రపంచస్థాయి అవార్డు రావడంపై హర్షం



రాజన్న సిరిసిల్ల, జూన్ 10: (నేటినిజం ప్రతినిధి):వేములవాడ ఓకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఫౌండర్, సీనియర్ జర్నలిస్టు ఎంఏ మన్నాన్ కు అంతర్జాతీయ గుర్తింపు పొందిన గ్లోబల్ వరల్డ్ రికార్డ్ సంస్థ బ్రూస్ లీ ఆల్ మార్షల్ ఆర్ట్స్–2022 ఇంటర్నేషనల్ అవార్డు రావడం పట్ల ఒకినావ స్పోర్ట్స్ కరాటే అకాడమీ చెందిన దాదాపు 100 మంది విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగామాస్టర్ మన్నాన్ తో శుక్రవారం కేక్ కట్ చేయించి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాస్టర్ మన్నాన్ తమకు కరాటేలో ఎన్నో నైపుణ్యాలు నేర్పి శారీరకంగా, మానసికంగా దృఢపరచి ఆత్మ స్థైర్యాన్ని నింపుతున్నారని అన్నారు. ఇలాంటి పురస్కారాలు మరెన్నో మన్నాన్ కు వరించాలని వారు కోరుకున్నారు. అనంతరం ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమి విద్యార్థులకు మన్నాన్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి

## -ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, ఎమ్మెల్యే రమేష్ బాబును కోరిన టీఎన్జీవో నాయకులు



తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే రమేష్ బాబును శుక్రవారం టీఎన్జీఓ నాయకులుమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన వినోద్ కుమార్, రమేష్ బాబులు సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా టీఎన్జీఓ అధ్యక్షులు మారం జగదీశ్వర్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ఎల్లాని ప్రవీణ్, కరీంనగర్ ఎల్ఎండి యూనిట్ అధ్యక్షులు గంగారపు రమేష్, టీఎన్జీఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉపాధ్యాయుల చంద్రశేఖర్ ఉన్నారు.

# వైవిధ్యమైన డిజైన్ సౌందర్యంతో హైదరాబాద్ జ్యువెలరీ, పెరల్ అండ్ జెమ్ ఫెయిర్ (హెచ్‌జెఏఫ్)



హైదరాబాద్, జూన్ 10:భారతదేశంలో సుప్రసిద్ధ బీ2బీ ఎగ్జిబిషన్‌ల నిర్వాహక సంస్థ ఇన్‌ఫార్మా మార్కెట్స్ ఇన్ ఇండియా తమ అత్యంత విజయవంతమైన ఈవెంట్లలో ఒకటైన హైదరాబాద్ జ్యువెలరీ, పెరల్ అండ్ జెమ్ ఫెయిర్ (హెచ్‌జెఏఫ్ 2022)ను నేడు ముత్యాల నగరి హైదరాబాద్‌లో అతి పెద్ద వాణిజ్య వేదికలలో ఒకటైన హెచ్ఐసీసీ, నోవోటెల్, హైటెక్ సిటీ వద్ద ప్రారంభించింది. భారీ స్థాయిలో ఆభరణాలపై దృష్టి కేంద్రీకరించిన ఈ కార్యక్రమంలో 250 మందికి పైగా ఎగ్జిబిటర్లు పాల్గొనడంతో పాటుగా వజ్రాలు, ట్రెండింగ్‌లో ఉన్న బంగారం మరియు విలువైన ఆభరణాలను ప్రదర్శిస్తున్నారు. ఈ సంవత్సరం, ఈ ప్రదర్శన అతి పెద్దది కావడంతో పాటుగా ఈ రంగం వృద్ధి సూచికగానూ నిలుస్తుంది. ఈ ప్రతిష్టాత్మక షోకు ముఖ్య అతిథిగా హిజ్ ఎక్సలెన్సీ శ్రీ మొహమ్మద్ మాలికీ, అంబాసిడర్ టు ఇండియా , ఎంబసీ ఆఫ్ కింగ్‌డమ్ ఆఫ్ మొరాకో పాల్గొనగా, గౌరవ అతిథిగా తెలంగాణా రాష్ట్ర పరిశ్రమలు మరియు వాణిజ్య ,ఐటీ , ఎలకా?ట్రనిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ జయేష్ రంజన్ ; భారతదేశంలో టర్కీ కాన్సుల్ జనరల్, కాన్సులేట్ ఆఫ్ టర్కీ హైదరాబాద్? శ్రీ ఒర్హాన్ యల్మాన్ ఒకన్ ; తెలంగాణా బులియన్, జెమ్ అండ్ జ్యువెలరీ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ జగ్దీష్ ప్రసాద్ వర్మ ; హెచ్‌జెఎంఏ అధ్యక్షుడు శ్రీ మహేందర్ తయాల్ ; హెచ్‌జెఎంఏ కన్వీనర్ శ్రీ ముకేష్ అగర్వాల్ ; ఏఐజె శ్రీ సుమేష్ వధేరా ; ఇన్‌ఫార్మా మార్కెట్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ యోగేష్ ముద్రాస్ ; ఇన్‌ఫార్మా మార్కెట్స్ ఇండియా గ్రూప్ డైరెక్టర్ శ్రీమతి పల్లవి మెహ్రా ; ఇన్‌ఫార్మా మార్కెట్స్ ఇండియా సీనియర్ పోర్ట్‌ఫోలియో డైరెక్టర్ శ్రీ పంకజ్ షెండే పాల్గొన్నారు. ఈ అంతర్జాతీయ షో కోసం ఎగ్జిబిటర్లను విభిన్నమైన విభాగాల నుంచి ఎంపిక చేశారు. ఈ ప్రదర్శకులు విస్తృత శ్రేణిలో ప్రపంచ శ్రేణి ఉత్పత్తుల రూపకల్పన సామర్థ్యం, ప్రపంచ వ్యాప్తంగా విభిన్న మార్కెట్‌ల అవసరాలను తీర్చే శక్తి పరిగణలోకి తీసుకుని ఎంపిక చేశారు. వీరు 1000కు పైగా ఎక్స్‌క్లూజివ్ బ్రాండ్లను ప్రదర్శిస్తారు. దీనికి హైటెక్ సిటీ జ్యువెలరీ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ (హెచ్‌జెఎంఏ), తెలంగాణా బులియన్ జెమ్స్ అండ్ జ్యువెలరీ ఫౌండేషన్ (టీబీజీజెఏఫ్), ఆల్ ఇండియా జ్యువెలర్స్ అండ్ గోల్డ్‌స్మిత్ ఫెడరేషన్ (ఏఐజెజీఎఫ్), ద బులియన్ అండ్ జ్యువెలరీ అసోసియేషన్ (టీబీజెఏ), జెమ్ అండ్ జ్యువెలరీ ట్రేడ్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (జీజెటీసీఐ) మద్దతునందిస్తున్నాయి. దాదాపు 50వేలకు పైగా నూతన డిజైన్లను ఎగ్జిబిటర్లు ప్రదర్శించనున్నారు. వీరిలో కీలకమైన ప్రదర్శకులలో శ్రీ శుభం జ్యువెలర్స్, స్వరూప్ జ్యువెలర్స్, చింతామణి గోల్డ్, నరేడీ జ్యువెల్స్, వినతి జ్యువెలర్స్ ; శ్రీ కల్పతరు, జ్యువెల్స్ పార్క్ మరియు జై గులాబ్ దేవ్ వంటివి ఉన్నాయి. ఈ ఎక్స్‌పోకు ముందుగా పలు రోడ్ షోలను చుట్టు పక్కల జిల్లాలైన కరీంనగర్, హనమ్‌కొండ, కావలి, ప్రొద్దుటూరు, వనపర్తిలలో నిర్వహించింది. దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆభరణాల షోలలో ఒకటిగా గుర్తింపు పొందిన హైదరాబాద్ జ్యువెలరీ, పెరల్ అండ్ జెమ్ ఫెయిర్ 2022 గురించి ఇన్‌ఫార్మా మార్కెట్స్ ఇన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ ముద్రాస్ మాట్లాడుతూ " ప్రపంచం కోసం భారతదేశపు తయారీ అనే భారత ప్రభుత్వ ప్రచారానికి ఓ క్లాసిక్ ఉదాహరణ హెచ్‌జెఏఫ్ 2022. ఈ తరహా భారీ ప్రదర్శన 75 బిలియన్ డాలర్లు/5.83 లక్షల కోట్ల ఎగుమతులను రాబోయే ఐదేళ్లలో చేరుకోవాలనే లక్ష్యానికి తోడ్పాటునందిస్తాయి. ఈ ఎక్స్‌పోలో పాల్గొన్న వారి స్పందన అభివృద్ధి చెందుతున్న మన దేశంలో ఈ రంగపు అభివృద్ధికి సైతం నిదర్శనంగా నిలువనుంది" అని అన్నారు. ఆయనే మాట్లాడుతూ " మెరిసే మరియు స్టేట్‌మెంట్ పీసెస్‌కు హైదరాబాద్ ఖ్యాతి గడించింది, దీనిలో కాసుల పేరు, టెంపుల్ జ్యువెలరీ, మనగ మలై, వంకీ వంటి వి సైతం ఉన్నాయి. ప్రకాశం పట్ల ఈ ప్రేమను హెచ్‌జెఏఫ్ వద్ద మేము అర్థం చేసుకున్నాము మరియు ఈ ఎక్స్‌పో ద్వారా ఈ రంగం నూతన శిఖరాలను చేరుకునేందుకు తోడ్పడనున్నాము. మా ఎక్స్‌పోలకు జెమ్స్ అండ్ జ్యువెలరీ రంగంలోని కొనుగోలుదారులు మరియు విక్రేతల నుంచి నిరంతర మద్దతు మాకు లభించడంతో పాటుగా ప్రతి సంవత్సరం ట్రెండింగ్ ఆవిష్కరణలు కూడా జరుగుతున్నాయి. సమీప భవిష్యత్‌లో మరింత మెరుగైన వృద్ధి ఉంటుందని ఆశిస్తున్నాను. దేశీయంగా మరియు అంతర్జాతీయంగా ఆభరణాల పరిశ్రమలో దీర్ఘకాల వృద్ధి చోటు చేసుకోనుంది" అని వెల్లడించారు.

# ఆడబిడ్డల కండ్లలో ఆనందం చూసేందుకే.. పట్టాల పంపిణీ : మంత్రి గంగుల



జూన్ 10:ఆడబిడ్డల కండ్లలో ఆనందం చూసేందుకే పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టాం. పండుగ లాంటి వాతావరణంలో రెండో విడత సింగరేణి ఇండ్ల పట్టాల పంపిణీకి తాను రావడం చాలా ఆనందంగా ఉందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీలోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండో విడత పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణి భూముల క్రమబద్ధీకరణ చేయాలని 2009లో సమైక్య రాష్ట్రంలో ఎంత మొత్తుకున్నా పట్టించుకోలేదన్నారు. స్వరాష్ట్రంలో జీవో 76 కోసం విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్ పోరాటం చేసి సీఎం కేసీఆర్ ఆశీస్సులతో ఇండ్ల పట్టాలు అందిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో దండాలు, దరఖాస్తులతో ప్రజలు విసిగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు దరఖాస్తులు ఇచ్చిన చేతులతోనే నేడు పట్టాలు ఇస్తున్నామన్నారు. తెలంగాణ వస్తే ఏమొస్తది అనేవారికి ఇంతకన్నా ఏం సమాధానం కావాలని ప్రశ్నించారు. కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్, గురుకుల విద్యతో పాటు పలు పథకాలతో బిడ్డల బంగారు భవిష్యత్తుకు అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు దీవెనార్థాలు అందించాలని కోరారు.

**కాంగ్రెస్ వాళ్లు ఢిల్లీకి ఏజెంట్లు.. బీజేపీ వాళ్లు గుజరాత్ బానిసలు : బాల్క సుమన్**

కాంగ్రెస్, బీజేపీలు రాజకీయాలు కలుషి తం చేసి ప్రజల్లో విషబీజాలు నాటుతు న్నారని, రెండు పార్టీలు కలిసి కేసీఆర్‌ను విమర్శించడం విడ్డూరంగా ఉందని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ వాళ్లు ఢిల్లీకి ఏజెంట్లని, బీజేపీ వాళ్లు గుజరాత్ బానిసలని విమర్శించారు. సింగరేణిలో 16 వేల మందికిపైగా తండ్రుల ఉద్యోగాలు బిడ్డలకు అందేలా చేసింది కేసీఆర్ కృషేనన్నారు. సింగరేణిలోని బొగ్గు బ్లాకులను అమ్మాలని బీజేపీ ప్రభుత్వం చూస్తే, ఎదురొడ్డి ఆ బొగ్గు బ్లాకులకు వేలం వేయకుండా అడ్డుకున్నామన్నారు. ఈ విషయాన్ని ప్రజలు సైతం గమనించి, తెలంగాణ పార్టీ చేస్తున్న అభివృద్ధిని గ్రహించి అందరికీ తెలియజేయాలన్నారు. ఈ పంపిణీ ప్రక్రియ పూర్తయితే ఐదు వేల మందికిపైగా మహిళలకు పట్టాలు అందుతాయని, వారంతా రూపాయి లేకుండా సొంతింటి యాజమానులుగా మారనున్నారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జోగురామన్న, రాజ్య సభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండె విఠల్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేణుకుంట్ల ప్రవీణ్, జిల్లా కలెక్టర్ భారతీ హోళీకేరీ, అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ కళ, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, టీఆర్ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర నిరుపేద కళాకారుల సంక్షేమ సేవా సంస్థ ప్రారంభించిన ప్రజా గాయకులు గద్దర్



రాజన్న సిరిసిల్ల, జూన్ 10: (నేటినిజం ప్రతినిధి):వేములవాడ పట్టణ రాజరాజేశ్వరీ మున్నూరు కాపు సత్రం తో తెలంగాణ రాష్ట్ర నిరుపేద కళాకారుల సంక్షేమ సంస్థ ప్రజా గాయకులు గద్దర్ సేవా సంస్థ ను జ్యోతి వెలిగించి ప్రారంభించి బ్రోచర్ ను ఆవిష్కరించారు తదుపరి కార్యక్రమం లో నిరుపేద కళాకారుల అభ్యున్నతికి పాటు పడుతున్న టువంటి మారం ప్రవీణ్ కుమార్ స్థాపించిన అటువంటి ఈ సంస్థ బాగుండాలని తన మంచి మనసుతో ఇచ్చినటువంటి 25మందికి నిరుపేద కళా కారులకు 9రకాల నిత్యావసరాల వస్తువులను అందజేశారు అనంతరం అమర వీరులకు 2ని లుమౌనం పాటించనైనది అనంతరం గద్దర్ మాట్లాడుతు ఏదైతే నిరు పేద కళాకారుల కొరకు ఈ సంస్థను స్థాపించారు ఈ సంస్థ పదికాలాలపాటు కళాకారుల అభివృద్ధికై పోరాటం చేసి ప్రతి పేద కళా కారునికి భూమి, ఇండ్ల ను వచ్చేల చెయ్యాలని పిలుపు ను ఇచ్చారు గ్రామాల్లో కి వెళ్లి ప్రజల ను చైతన్యవంతం చేయాలని కోరారు కళా కారులందరిని క్రోడీకరించి వేములవాడ నుండి రాజన్న కు కోడె కట్టి కళా యాత్రను ప్రారంబిస్తానని అన్నారు ఈ కార్యక్రమం లో తెలంగాణ త్యా గ ధనుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు మారాంపెల్లి రవీందర్, తెలంగాణ ధూమ్ ధామ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వంతడుపుల నాగరాజు, వేములవాడ సెస్ డైరక్టర్ పొలాస నరేందర్, కౌన్సిలర్ కొండా కనకయ్య, మారం కుమార్ ప్రముఖ న్యాయవాది నేరెళ్ల తిరుమల గౌడ్, బొజ్జ కనకయ్య, కూర గాయల కొమురయ్య, గాయకులు ఓ రుగంటి శేఖర్, నిరుపేద కళా కారుల సంక్షేమ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మారం ప్రవీణ్ కుమార్, కన్వీనర్ లు యెల్లా పోశెట్టి, సోమి నేని బాలు, మాన్వాడ లక్ష్మి నారాయణ, గంగా శ్రీ కాంత్ కీసర నర్సింగం మిద్దెవినీత్ వెంపటి సంతోష్ కుమార్, కో కన్వీనర్ లు వెదిరె రవి విజయ్ యాదవ్, రాములు, నవీన్ ఆడెపు చందు మామిండ్ల సత్తయ్య, గరిగంటి చంద్రయ్య లు పాల్గొన్నారు

# దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు

## -ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు



రాజన్న సిరిసిల్ల, జూన్ 10: (నేటినిజం ప్రతినిధి):దళిత కుటుంబాలలో పేదరికాన్ని దీర్ఘకాలికంగా తొలగించి వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు ఇవ్వడమే దళితబంధు పథకం ఉద్దేశ్యమని ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు అన్నారు.

వేములవాడ నియోజకవర్గంలో మొదటి దశలో 10 కోట్లతో 100 స్కీముల్లో రెండవ స్కీములో భాగంగా వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచలో లక్ష్మీ నారాయణ సూపర్ మార్కెట్ ను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ప్రణాళికా సంఘము ఉప అధ్యక్షులు బోయినపల్లి వినోద్, జెడ్పి చైర్మన్ న్యాలకొండ అరుణ, జెడ్పీటీసీ రవి, ఎంపీపీ బూర వజ్రమ్మ, వైస్ ఎంపీపీ ఆర్సీ రావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 18, 19న జర్నలిస్టుల శిక్షణా తరగతులు.. ఆర్టీసీ కల్యాణమండపంలో నిర్వహణ

హైదరాబాద్, జూన్ 10:హైదరాబాద్ జిల్లా జర్నలిస్టుల శిక్షణా తరగతులు ఈ నెల 18, 19న ఆర్టీసీ కళ్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ తెలిపారు. తరగతుల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్ల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగే శిక్షణా తరగతులలో మంత్రులు, డిప్యూటీ స్పీకర్, శాసన మండలి, శాసనసభ సభ్యులు అతిథులుగా పాల్గొని జర్నలిస్టులనుద్దేశించి ప్రసంగించనున్నారు. మీడియాలో నిష్ణాతులైన సీనియర్ జర్నలిస్టులు, ఎడిటర్లు, వారి అనుభవాలను జర్నలిస్టులతో పంచుకుంటారు.

# టీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు



రాజన్న సిరిసిల్ల, జూన్ 10: (నేటినిజం ప్రతినిధి):వేములవాడ రూరల్ మండలం నుకలమర్రి గ్రామం నుండి 200ల మంది రోమాల ప్రవీణ్ ఆధ్వర్యంలో టీఆరెస్ పార్టీలో చేరికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ బాబు వారికి పార్టీ కండువా కప్పి సదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ టీఆరెస్ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులమై టీఆరెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘము ఉపాధ్యక్షులు వినోదకుమార్, జడ్పీటీసీ వాణి–తిరుపతి, మార్కెట్ కమిటీ చెర్మన్ హన్మాండ్లు, టీఆరెస్ మండలం అధ్యక్షులు గోస్కుల రవి, ఏఎంసి డైరెక్టర్ అంజనీకుమార్, సర్పంచ్ తిరుపతి, బీసీ సెల్ రూరల్ మండలం అధ్యక్షులు సోమినేని బాలు, ఎర్రానాయక్, శంకర్, అరుణ్, కమలాకర్, పిట్టల వెంకటేష్ పాల్గొన్నారు.

# భారతీయ వ్యాపార సమాజంతో కార్బన్ న్యూట్రల్ ఆర్థిక వ్యవస్థ కోసం అతిపెద్ద వేదికగా నిలువనున్న రెన్యూఎక్స్ 2022



హైదరాబాద్, జూన్ 10: ఇతర విద్యుత్ వనరులపై ఆధారపడటం తగ్గించి,పునరుత్పాదక విద్యుత్ వైపు వేగవంతంగా మళ్లేందుకు ఉన్న అవకాశాలను ఇండియా అన్వేషిస్తోన్న వేళ సమగ్రమైన పునరుత్పాదక విద్యుత్ కార్యక్రమం రెన్యూఎక్స్ 2022 ఆరవ ఎడిషన్ నేడు హైదరాబాద్‌లోని హైటెక్స్ వద్ద ప్రారంభమైంది. ఇండియా తమ విద్యుత్ అవసరాలలో సగం అంటే సుమారు 500 గిగావాట్ విద్యుత్‌ను 2030 నాటికి పునరుత్పాదక విద్యుత్ వనరుల ద్వారా సొంతం చేసుకోవడానికి లక్ష్యంగా పెట్టుకోవడంతో పాటుగా 2070 నాటికి ఉద్గారాల విడుదల పరంగా నెట్ జీరో చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. 'అన్‌లాకింగ్ ద ఎరా టు నెట్ జీరో ఎమిషన్స్' నేపథ్యంతో నిర్వహిస్తోన్న ఈ షో ద్వారా పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిని పెంచాల్సిన ఆవశ్యకతను తెలుపుతూనే సస్టెయినబల్ డెవలప్‌మెంట్ గోల్స్ దిశగా వాటాదారులు పయనించాల్సిన ఆవశ్యకతనూ తెలుపుతుంది.

దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో విద్యుత్, గృహ శాఖలకు సంబంధించి ప్రభుత్వ స్పెషల్ ?ఫ్ సెక్రటరీ శ్రీ సునీల్ శర్మ, ఐఏఎస్ ; తెలంగాణా స్టేట్ రెన్యువబల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ (టీఎస్‌రెడ్కో) వైస్ చైర్మన్ అండ్ ఎండీ శ్రీ ఎన్ జానయ్య ; రెసీ డైరెక్టర్ జనరల్ మరియు (పూర్వ) ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ?తెలంగాణా ప్రభుత్వం శ్రీ అజయ్ మిశ్రా, ఐఏఎస్ ; కాన్సుల్ జనరల్ ఆఫ్ కింగ్‌డమ్ ఆఫ్ బెల్జియం ఇన్ ఇండియా కాన్సుల్ జనరల్ శ్రీ బ్రసెల్‌మన్స్ పియర్రీ? ఇమ్మానుయేల్ ; బ్రిడ్జ్ టు ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ వినయ్ రస్తోగీ వంటి వారు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతంగా మోతెబిందు శస్త్ర చికిత్స

## -వైద్యాధికారి డా.ఆర్ మహేష్ రావు



రాజన్న సిరిసిల్ల, జూన్ 10: (నేటినిజం ప్రతినిధి):వేములవాడ ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిలో కంటి (మోతిబిందు)శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి చేసినట్లు వైద్యాధికారి డా.మహేష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొట్టమొదటి సారిగా పూర్తిస్థాయి ఉచిత కంటి శస్త్ర చికిత్స చేయడం జరిగిందని అన్నారు. బోయినపల్లి మండలం కోరెం గ్రామానికి చెందిన లింగవ్వ వయసు (45)కంటి సమస్యతో ఏరియా ఆస్పత్రికి రావడం జరిగిందని, సదరు రోగిని పరీక్షించి వైద్య పరీక్షలు నిర్వహించి కంటి శస్త్ర చికిత్స అవసరమని గుర్తించినట్లు పేర్కొన్నారు. దీంతో ఆరోగ్యశ్రీ ద్వారా వేములవాడ ఆస్పత్రిలో పూర్తిస్థాయి ఉచితంగా కంటి శస్త్ర చికిత్స చెయ్యడం జరిగిందన్నారు. ఈ శస్త్రచికిత్సలో వైద్య బృందం డాక్టర్ మురళి కృష్ణ, డాక్టర్ రత్నమాల, థియేటర్ అసిస్టెంట్ నరసింగం, రాజేందర్ పాల్గొన్నారు.

# మార్కెట్‌లోకి హోండా నూతన మోడల్ కారు

## -కారు ను విడుదల చేసిన ఖమ్మం డి టి ఓ – తోట కిషన్ రావు



ఖమ్మం, జూన్ 10 (నేటి నిజం ప్రతినిధి) :ఖమ్మం మార్కెట్ లోకి నూతన మోడల్ హోండా సిటీ (ఈ హెచ్ ఈ వి ) హైబ్రిడ్ వర్షన్ కారును విడుదల చేశారు. ఖమ్మం బైపాస్ రోడ్డు లోని శ్రీ శ్రీ సర్కిల్ లో ఉన్న గ్రీన్ హోండా షోరూం లో ఈ కారును శుక్రవారం ఖమ్మం డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ (డి టీ వో ) తోట కిషన్ రావు, విడుదల చేశారు. ఎండి కపిల్ ప్రసాద్ కానూరి మాట్లాడారు. హోండా సెవింగ్ కోలేజేన్ మే టికేషన్ బ్రేకింగ్ సిస్టమ్, ఆడప్ట్ క్రూస్ కంట్రోల్ లేన్ కీప్ అసిస్ట్ సిస్టం, హిల్ స్టార్ట్ అసిస్ట్ లాంటి తదితర ప్రత్యేకతలు ఈ కారు సొంతమని తెలిపారు. వీటితో పాటు పెట్రోలు ప్రారంభ ధర19.49 లక్షల తో పాటు మైలేజీ లీటరుకు 26.7 కిలోమీటర్లు వస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షోరూం సిబ్బంది సేల్స్ మేనేజర్ ఆర్.ఉపేందర్, సత్య ప్రకాష్, పుణ్యశ్వరరావు, గౌస్, డి.ఉపేందర్, రాము, బ్యాంకు మరియు ఫైనాన్సర్ తదితరులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాలకు దళిత బంధు మొదట ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరం

## -ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు



రాజన్న సిరిసిల్ల, జూన్ 10: (నేటినిజం ప్రతినిధి):వేములవాడ, జూన్ 10: ముంపు గ్రామాలకు దళిత బంధు మొదట ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరమని ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు అన్నారు. వేములవాడ అర్బన్ మండలంలోని చీర్లవంచ గ్రామంలో దాదాపు రూ.60 లక్షల రూపాయల క్రీడా మైదానం, మన ఊరు– మన బడి కార్యక్రమం, మహిళా సంఘ భవనం, సంఘ భవనం, పాల కేంద్రం, పల్లె ప్రగతి ప్రారంభోత్సవముతో పాటు భూమిపూజ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముంపు గ్రామాల సమస్యలు పూర్తిగా పరిష్కరించుకొని సాధారణ గ్రామాలుగా కావాలని అందుకు కృషి చేస్తామని అన్నారు. మంత్రి వర్యులు కేటీఆర్ ను ముంపు గ్రామాల ఉపాధి కొరకు అడగగా,సానుకూలంగా స్పందించారని అన్నారు. దళితబంధు కార్యక్రమం మొట్ట మొదటగా ముంపు గ్రామాల్లో ప్రారంభించడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు.

# బడి బస్సులపై అధికారుల కొరఢా

హైదరాబాద్, జూన్ 10:పాఠశాలలు తెరుచు కోనున్నాయి విద్యార్థుల రవాణా కోసం తల్లిదండ్రులు బస్సులు, వ్యాన్లు, ఆటోలపై ఆధార పడుతున్నారు? అయితే పలు విద్యాసంస్థలు కాలం చెల్లిన బస్సులనే విద్యార్థుల రవాణాకు ఉపయోగిస్తున్నారు? దీంతో విద్యార్థుల తల్లిదం డ్రులను ఆందోళన చెందుతున్నారు. విద్యాసంస్థల యాజమా న్యాలు బస్సు చార్జీలపై చూపిస్తున్న శ్రద్ధ విద్యార్థుల భద్రతపై చూపించకుండా గాలికి వదిలేస్తున్నారు విద్యార్థులను తరలించేందుకు బస్సు ఫిట్నెస్‌గా లేని కారణంగా, అనుభవం లేని డ్రైవర్లతో నిత్యం ప్రమాదాలు సంబవిస్తున్నాయి .అయినప్పటికీ యాజమా న్యాలు పట్టించుకోవడం లేదన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.. కొన్ని విద్యాసంస్థల్లో కాలం చెల్లిన బస్సులకు పై–పై మెరుగులు దిద్దీ ఆర్టీఏ అధికాలతో కుమ్మక్కై పర్మిట్లు తీసుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. బస్సు చార్జీల పేరుతో ఒక్కో విద్యార్థి నుంచి రూ. 8 వేల నుంచి రూ. 10 వేల వరకు చార్జీలను ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న చార్జీలకు తగినట్లుగా భద్రత కల్పించడంలో పాఠశాలల యాజమాన్యాలు నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

స్కూల్ బస్సు డ్రైవర్ల ఎంపికలో..

అయితే స్కూల్ బస్సు డ్రైవర్ల ఎంపికలో విద్యా సంస్థల యాజమాన్యాలు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. శిక్షణ పొందిన, ఆరోగ్యంగా ఉన్న డ్రైవర్లకు ఎక్కువ వేతనం చెల్లించాలన్న కారణంగా 60 ఏళ్లు నిండిన వారిని డ్రైవర్లుగా ఎంపిక చేసుకుంటున్నారన్న విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు. అధిక శాతం స్కూలు బస్సులు ఫిట్నెస్ చేయించుకోలేదని ఆర్టీఏ అధికారులు చెబుతున్నారు. అయితే ఫిట్‌నెస్ చేయించుకోని స్కూలు బస్సులను ఆర్టీఏ అధికారులు సీజ్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కాగా వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు ప్రారంబానికి నెల రోజుల ముందే బస్సులకు ఫిట్నెస్ పరీక్షలు చేయించుకోవాలి. అయినా ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో విద్యా సంస్థల యాజమా న్యాలు బస్సులకు ఫిట్నెస్ చేయించుకోలేదు. దీంతో రంగంలోకి దిగిన ఆర్టీఏ అధికారులు స్కూలు బస్సులపై కొరఢా జులిపించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

బస్సులలో 25 నుంచి 40 వరకు సీటు కెపాసిటి ఉండగా 40 నుంచి 60 మంది విద్యార్థులను బస్సులో ఎక్కించుకుంటున్నారు. ఏదైన అనుకోని ప్రమాద సంఘటన చేసుకొంటే పెద్ద మొత్తంలో నష్టం జరిగే అవకాశం ఉంది. ఫిట్నెస్ కలిగిన బస్సుల్లోనే విద్యార్థులు ప్రయాణించేలా విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి. అయితే చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను స్కూళ్లకు ఆటోలలో పంపిస్తున్నారు. ఆటోలలో కూడా పరిమితికి మించి 10 నుంచి 15 మంది విద్యా ర్థులను తీసుకు వెళుతున్నారు. ఆటో ముందు భాగంలో రెండు వైపులా పదుల సంఖ్యలో వేసుకొని వెళుతున్నారు. అయినా ఆర్టీఏ అధికారులు, పాఠశాలల యాజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవటం లేదు.

# వర్క్ ఫ్రం హోం మోడల్‌పై యాపిల్ సీఈఓ కీలక వ్యాఖ్యలు

న్యూయార్క్, జూన్ 10 కార్యాలయాల నుంచి పనిచేసేందుకు ఉద్యోగులు విముఖత చూపడంతో వర్క్ ఫ్రం ఆఫీస్ మోడల్‌ను టెక్ దిగ్గజం యాపిల్ వాయిదా వేసింది. వారానికి కనీసం మూడు రోజులు ఆఫీస్ నుంచి పనిచేయాలని కోరడంతో కంపెనీ మెషిన్ లెర్నింగ్ హెడ్ ఏకంగా లక్షల జీతాన్ని వదులుకుని సెర్చింజన్ దిగ్గజం గూగుల్‌లో చేరారు. వారానికి మూడు రోజుల పాటు వర్క్ ఫ్రం ఆఫీస్ పద్ధతికి ఉద్యోగుల నుంచి ప్రతిఘటన ఎదురవడంతో ఈ మోడల్ అమలును కంపెనీ వాయిదా వేసింది.

మే 23 నుంచి హైబ్రిడ్ పద్ధతిని ప్రారంభించాలని యాపిల్ తొలుత భావించగా ఆ ప్రతిపాదనపై కంపెనీ వెనక్కితగ్గింది. కొవిడ్–19 కేసులు పెరుగుతుండటంతో ఈ ప్రతిపాదన అమలులో జాప్యం చేస్తున్నామని యాపిల్ చెబుతున్నా ఎప్పటి నుంచి ఉద్యోగులను కార్యాలయాలకు రప్పిస్తారనే వివరాలనూ ఇంకా వెల్లడించలేదు. ఇక యాపిల్ సీఈఓ టిమ్ కుక్ వర్క్ ఫ్రం హోం మోడల్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

ఇంటి నుంచి పనిచేయడం అన్ని ప్రయోగాలకూ తల్లి వంటిదని టిమ్ కుక్ వ్యాఖ్యానించారు. వర్క్ ఫ్రం హోం, హైబ్రిడ్ వర్క్ మోడల్ రెండింటిలో మెరుగైనది గుర్తించే క్రమంలో అన్ని ప్రయోగాలకు తల్లి వంటి వర్క్ ఫ్రం హోం మోడల్‌ను పైలట్ ప్రాజెక్ట్‌గా నడుపుతున్నామని చెప్పుకొచ్చారు. వ్యక్తిగతంగా తాను ప్రత్యక్షంగా వ్యక్తులతో భేటీనే కోరుకుంటానని, అలాగని వర్చువల్ మీటింగ్స్ ఐడియాను తోసిపుచ్చలేమని టిమ్ కుక్ న్యూయార్క్‌లో టైమ్ 100 సింపోజియంలో పేర్కొన్నారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.